

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 29 మార్చి 2025 15 పేజీలు


# అక్రమ ఇసుక పురాణం.....



సూర్య కోరుట్ల నియోజకవర్గం

ప్రభుత్వాలు మారుతున్న,పాలకులు మారుతున్న అక్రమ ఇసుక రవాణా మాత్రం ఆగటం లేదు.గత ప్రభుత్వంలోని కొందరు నాయకులు చేసిన నిర్వాహాకం వల్ల అక్రమ ఇసుక రవాణాకు ఊతమిచ్చినట్టు అయింది.దీంతో పట్టణాల నుండి పల్లెల వరకు ఈ ఇసుకను అందినకాడికి దోచుకెళుతున్నారు. ఇసుకసురులు ,ప్రభుత్వం అక్కడక్కడ ఇసుక రీచ్‌లు పెట్టినప్పటికి అక్రమ ఇసుక మాఫీయా ఆగడాలు మాత్రం ఆగటం లేదు.అక్రమ ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అంతరించి తాగు,సాగునీటికి కష్టాలు వాటిల్లుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు... 2లో



- నాగులపేటలో ఇంటిపక్కనే ఇసుక డంపులు
- ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసినా ఆగని అక్రమ ఇసుక దందా
- గత పాలక నాయకులు అక్రమ ఇసుక రవాణా కు ఆజ్యం
- గోదావరి పరివాహాక ప్రాంతాల్లో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు
- నియోజకవర్గంలో రోజుకు లక్షల్లో వ్యాపారం,పట్టించుకోని అధికారులు

## ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సలహాలు అందించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ




సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను కోరారు. శుక్రవారం, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటరు జాబితా సవరణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రానున్న రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాల అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన (మిగతా 2లో)

## పరువు హత్య

- ప్రేమించిన పాపానికి కడతేర్చిన వైనం..
- పుట్టినరోజే.. చివరి రోజు..
- గొడ్డలితో దాడిచేసి హతమార్చిన యువతీతండ్రి

సూర్య ఎలిగేడు (వివరాలు 2లో)



## డ్రైనేజీ ఇలా...ప్రజలు నడిచేది ఎలా.?

- రాయికల్ మున్సిపల్ పరిధిలో కాంట్రాక్టర్ నిర్వాకం
- ప్రజలకు తప్పని తిప్పలు.
- అధికారులు స్పందించాలని కాలనీవాసులు వినతి

సూర్య రాయికల్

రాయికల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. పట్టణ కేంద్రంలో చేపడుతున్న పలు డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించడంతో పాటు ఇష్టారాజ్యంగా పద్ధతి లేకుండా కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేపట్టడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదనడానికి ఈ డ్రైనేజీ (మిగతా 2లో)



# అక్రమ ఇసుక పురాణం.....

- నాగులపేటలో ఇంటిపక్కనే ఇసుక డంపులు
- ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసినా, ఆగని అక్రమ ఇసుక దందా
- గత పాలక నాయకులు అక్రమ ఇసుక రవాణా కు ఆజ్యం
- గోదావరి పరివాహక ప్రాంతాల్లో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు.
- నియోజకవర్గంలో రోజుకు లక్షల్లో వ్యాపారం,పట్టించుకోని అధికారులు

**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

ప్రభుత్వాలు మారుతున్న,పాలకులు మారుతున్న అక్రమ ఇసుక రవాణా మాత్రం ఆగటం లేదు, గత ప్రభుత్వంలోని కొందరు నాయకులు చేసిన నిర్వాహాకం వల్ల అక్రమ ఇసుక రవాణా కు ఊతమిచ్చినట్టు అయింది,దీంతో పట్టణాల నుండి పల్లెల వరకు ఈ ఇసుకనుఅందినకాడికి దోచుకెళుతున్నారు ఇసుకసురులు,ప్రభుత్వం అక్కడక్కడ ఇసుక రీచ్ లు పెట్టినప్పటికి అక్రమ ఇసుక మాఫీయా ఆగడాలు మాత్రం ఆగటం లేదు, అక్రమ ఇసుక రవాణా వల్ల భూగర్భ జలాలు అంతరించి తాగు,సాగునీటికి కష్టాలు వాటిల్లుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడు...



**- ఆ నాటి విత్తనం నేను చెట్టుగా మారి**

కోరుట్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వం పదెళ్ల పాటు అధికారంలో ఉంది,దీంతో రెండు,మూడవ స్తాయి నాయకులు అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు,కోరుట్ల పట్టణంతోపాటు మెట్ పల్లి లో కూడా కౌన్సిలర్ నుండి ఇతర నాయకుల వరకు ట్రాక్టర్లు తీసుకొని ఇసుక అక్రమంగా రవాణా చేయడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది, ప్రతి నాయకుడు ఇష్టానూసారంగా వ్యవహరించి ట్రాక్టర్లు కొనుగోలు చేసి పరిసర ప్రాంతాల్లో ఇసుకను యదేచ్ఛగా రవాణా చేశారు, సుమారు రెండు సంవత్సరాల పాటు ఈ తంతు కొనసాగింది, ఇందులో కోరుట్ల మండలం ఓ గ్రామానికి చెందిన కీలకమైన వ్యక్తి ముఖ్య పాత్ర పోషించగా, కోరుట్ల పట్టణంలో కూడా చాలామంది అక్రమ ఇసుక రవాణా చేశారు, మెట్పల్లి పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో కూడా ఈ ఆనవాయితీ కొనసాగింది. ప్రభుత్వం మారాక సదరు నాయకులు కొందరు బినామీ పేర్లతో కొనసాగుతుండగా మరికొందరు వదిలేశారు.

**- గ్రామమంతా ఇసుక,రవాణా చేస్తున్నదెవరు ?**

ఒక్కో గ్రామంలో ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది అది ఆ గ్రామం యొక్క విధి విధానాలను తెలియజేస్తుంది, కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో మాత్రం కొందరు అధిక సంఖ్యలో ఇసుకను రవాణా చేస్తారు, వాగులో ఉన్న ఇసుకను టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి గ్రామంలోని కొందరి తమ ఇళ్ల పక్కన నిలువ ఉంచుకుంటారు, ఎవరైనా ఇసుక కావాలనుకున్నప్పుడు ఆ ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అమ్ముతారు . గ్రామంలో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి షరా "మామూళ్లే" అన్నట్టు వ్యవహారిస్తున్నారు. కోరుట్ల పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో యదేచ్ఛగాకొనసాగుతుంది..

**- ఇసుక రీచ్ పేరుతో ఇష్టానూసారం**

జిల్లాలో ప్రభుత్వం ఇసుక రీచ్ లు ఏర్పాటు చేశారు,మెట్ పల్లి మండలం అత్మకూర్‌లో ఇసుక రీచ్ ఏర్పాటు చెయ్యగా గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు, ఇసుక రీచ్ ఏర్పాటుతోకుంటలు, చెరువులు, వాగులు అడుగంటుతాయని, ఇసుక అధికంగా తీసుకుపోవడం వల్ల భూగర్భ జలాలు అంతరిస్తాయని ఈ నెల 21 తేది గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉంటే ఇసుక రీచ్‌లు ఏర్పాటు చెయ్యడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఇసుకను కొనుకోలు చేసి వాటిని బయట మార్కెట్ లో అమ్ముకోవాలి,అయితే ఇసుక రీచ్ గ్రామంలో కూడా పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుంది. కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసారు,కానీ ప్రభుత్వానికి చెల్లించె రవాణా తక్కువ అక్రమంగా తరలించేది ఎక్కువగా మారింది, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**- మూడవ "కన్ను" గప్పీ దందా...-**

కోరుట్ల పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు మల్లాపూర్ మండలంలో గోదావరి తీరమైన వాల్గొండ, కొత్తదాంరాజు పల్లి ,ఓబులాపూర్, వేంపల్లి వెంకట్రావుపేట, ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి, డబ్బా, వివిధ గ్రామాల ప్రాంతాల నుండి గోదావరి ప్రవహిస్తుంది, దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమ ఇసుక మాఫియా యదేచ్ఛగా ఇసుకను కొల్లగొడుతున్నారు, మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో నాలుగు వాగులు కలిసే ప్రాంతం ఉండడంతో పెద్ద ఎత్తున ఇసుక అక్కడ నిలుస్తుంది, దీంతో సాతారం నుండి రాత్రి సమయంలో వందల సంఖ్యలో ఇసుక ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు, ఇసుక కోసం గ్రామంలో టెండర్లు కూడా వేసి ఆ టెండర్ల ప్రకారం రవాణా చేస్తున్నారు. కోరుట్ల మండలం నాగులపేట ,సంగేం, పైడిమడుగు, కల్లూరు, ఐలాపూర్,ఎకిన్ పూర్, చిన్న మెట్పల్లి, మోహన్ రావు పేట్, ఇలా పలు గ్రామాల నుండి ఇసుకను జగిత్యాల పెద్దపెల్లి జిల్లాకు తరలిస్తున్నారు ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు 3000 నుండి 4000 వరకు డిమాండ్ బట్టి తీసుకుంటారు...

**- ప్రభుత్వ అనుమతి స్టిక్కర్లు ఇసుక రవాణాకు వేయ్యరాదా**

రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో కొన్ని టిప్పర్లు ప్రభుత్వ అనుమతితో అంటూ టిప్పర్ ముందర స్టిక్కర్ అంటించుకుని రవాణా చేస్తున్నారు, ప్రభుత్వ అనుమతితో రవాణా సాగుతుంది, ఇప్పుడు ప్రభుత్వం జిల్లాలో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేశారు, అలాంటి ఇసుక రీచ్ ల నుండి ఇసుక టిప్పర్ల ద్వారా లారీ ట్రాక్టర్ ద్వారా రవాణా చేసినట్లైతే వాటికి కూడా ప్రభుత్వ అనుమతితో అనే స్టిక్కర్లు మంజూరు చేస్తే, నిజమైన రవాణా ఏదో అక్రమంగా తరలించే రవాణా ఏదో తెలిసే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. ఇసుక రీచ్ లో నుండి ట్రాక్టర్లలో పెద్ద మొత్తంలో ఇసుక రవాణా జరుగుతుండగా అనుమతి పొందిన ట్రాక్టర్లకు ప్రభుత్వ అనుమతి స్టిక్కర్లు అందజేస్తే అక్రమ ఇసుక రవాణాను అరికట్టవచ్చని ప్రజలు కోరుతున్నారు..

**- ఇసుక "మాఫీయా" అడ్డుకుంటే దాడులే...**

అక్రమ ఇసుక రవాణా చేసే వారిది ఎవరైనా ఆ ప్రాంతానికి వెళ్లి తనిఖీలు నిర్వహించినా, లేదా ఎవరైనా ఫోటోలు తీసిన దాడులకు పాల్పడుతున్న వైనాలు కనిపిస్తున్నాయి, అక్రమ ఇసుకను అరికట్టేందుకు అటు రెవెన్యూ అధికారులు ఇటు పోలీసు యంత్రాంగం అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించినప్పుడు, వారం పది రోజులు మానేసి ఆ తర్వాత మళ్లీ యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాలో అధికారుల అలసత్వం, నాయకుల సహకారం వల్ల కొనసాగుతుంది. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా అరికట్టకపోతే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అంతరించి తాగు,సాగు నీటి కష్టాలు ఎదురవడం ఖాయం. రాత్రి వేళల్లో నిఘా పెట్టి ఈ అక్రమ ఇసుక రావాలని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

**- రుణాల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలి - డిఆర్డిఏ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను 150కి పెంచుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సమీక్ష సమావేశం నగరంలోని స్వశక్తి భవన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను 49 నుండి 150 కి పెంచుతున్నామని తెలిపారు. కొనుగోళ్ల పట్ల ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఏఈవోలు, ఏపీఎంలు, సెంటర్ ఇన్చార్జిలకు కొనుగోళ్ల అంశంలో మండలాల వారీగా శిక్షణ ఇవ్వాలని




తెలిపారు. తేమ యంత్రాలు సమకూర్చాలని, రైతులకు అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ధాన్యం రకాలు, నిర్దిష్ట ప్రమాణాలు తెలియజేసే బ్యానర్ ని కొనుగోలు కేంద్రాల వద్ద ప్రదర్శించాలని సూచించారు.వచ్చే ఏడాది స్త్రీనిధి రుణాలకు సంబంధించి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను పెంచాలని సూచించారు. లింకేజీ రుణాల నివేదిక ప్రతిరోజు పంపించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమాకు సంబంధించిన క్లైమ్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పంపించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేసే అంశాన్ని చర్చించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ సునీత, డీపీఎంలు ప్రవీణ్, తిరుపతి, స్త్రీనిధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

# పరువు హత్య

- ప్రేమించిన పాపానికి కడతీర్చిన వైనం..
- పుట్టినరోజే. చివరి రోజు..
- గొడ్డలితో దాడి చేసి హతమార్చిన యువతీతండ్రి..

**సూర్య ఎలిగేడు**



పెద్దపల్లి జిల్లాలో గురువారం రాత్రి జరిగిన పరువు హత్య కలకలం సృష్టించింది. ప్రేమించిన పాపానికి 17 సంవత్సరాల యువకుడిని గొడ్డలతో అతి దారుణంగా హతమార్చాడు యువతీతండ్రి.ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ గత కొద్ది రోజులుగా ప్రేమిస్తున్నాడు. ఇరువురి కులాలు వేరు కావడంతో సహించలేకపోయాడు. పలుమార్లు హెచ్చరించాడు ఎలాగైనా అంతమందించాలని ప్లాన్ వేశాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా రాత్రి వేళ తన స్నేహితులతో వేడుకలు చేసుకుంటున్న సమయంలో యువతి తండ్రి సదయ్య ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేశాడు. తీవ్ర గాయాలతో కుప్పకూలిపోయిన సాయికుమార్‌ను వెంటనే స్నేహితులు సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందిస్తుండగానే మృతి చెందాడు. పరువు హత్య ఘటనతో ఒక్కసారిగా జిల్లా వ్యాప్తంగా కలకాలం రేగింది. పుట్టినరోజు నాడే తమ కుమారుడిని అంతమొందించడంతో మృతుడి కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసిపి గజ్జి కృష్ణ లు మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సలహాలు అందించాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ సలహాలు సూచనలు అందించాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ ఇలా...ప్రజలు నడిచేది ఎలా.?

(మొదటి పేజి తరువాయి)

నిలువుటద్దం.వివరాల ప్రకారం రాయికల్ పట్టణంలోని మొదటి వార్డులో గల మైనార్టీ కాలని, కృష్ణవేణి స్కూల్ వెనకాల గల కాలనీలో గుత్తేదారు ఇష్ట రాజ్యాంగ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు మధ్యలో నుండి డ్రైనేజీ నిర్మించి,అలానే నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతుందని,తరుచూ ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.'డ్రైనేజీ ఇలా ఉంటే మేము నడిచేది ఎలా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.అనాలోచితంగా నిర్మించిన డ్రైనేజీ పై పట్టణ అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే ప్రజలకు తిప్పలు తప్పడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత పట్టణ అధికారులు స్పందించి, రోడ్డుకు అడ్డంగా నిర్మించిన డ్రైనేజీ పై వంతెన నిర్మాణం చేపట్టేలా సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని,కాలని ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని ముఫ్తి ఘియాస్ నిరసన గళం

**సూర్య కరీంనగర్ టౌన్**



అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వఖ్ఫ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జమియతుల్ ఉలేమా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ నల్ల రిబ్బన్ ను చేతికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ వక్ఫ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈచట్టం తేవడానికి కొత్త కుట్రలు చేస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా ఆందోళన ఉదృతం చేస్తామని, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో యావత్తు ముస్లింలందరూ, వర్గ విభేదాలను పక్కనపెట్టి, అందరూ ఏకతాటిపైకి వచ్చి చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ వైఖరిని సమిష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వక్ఫ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భవిష్యత్తులో దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

# రసవత్తరంగా మహాజన సభ

## - పలు అంశాలపై పాలకవర్గాన్ని అధికారులను నిలదీసిన రైతులు
## - వెలగ పండులో గుజ్జు మాయమైనట్టు సొసైటీలో నిధులు ఎటుపాయే?

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో పరిధి రైతుల సమక్షంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం రోజున రైతుల మహాజన సభ రసవత్తరంగా జరిగింది. రైతుల ముఖాముఖి జరిగిన ఈసమావేశంలో చందుర్తి మండల రైతుసంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య సభ్యుల వాటాదనం గురించి నిలదీయగా స్పందించిన సింగిల్ విండో సీఈవో సభ్యుల వాటదనం సహకార బ్యాంకులో ఉండగా అందులో నుండి ఆధార్ అనుసంధానంగా కొంతమందికి గతంలోవ్యక్తిగత రుణాలు ఇవ్వడం జరిగిందని అట్టి రుణాలను రికవరీ చేయవలసి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రైతు నాయకులు ఒక రైతుపై ఒకటి కంటే ఎక్కువ రుణాలు ఎట్లా ఉన్నాయని రైతు ప్రమేయం లేకుండానే రైతు పేరు నా రుణం ఎట్లా వచ్చిందని నిలదీయగా అట్టి వాటపై 51 జీవో ఆధారంగా విచారణ జరుగుతుందని త్వరలోనే అవకతవకలపై నివేదికలు వస్తాయని అవి రాగానే వాటి ఆధారంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పాలకవర్గం



తెలిపారు. వెలగ పండులో గుజ్జు మాయమైనట్లు సొసైటీకి సంబందించిన నిధులు ఏమయినాయో అని మాజీ ఎంపీపీ భర్త భైరగోని రమేష్ సభముకంగా నీలాదియగా స్పందించిన డైరెక్టర్ గత సి ఈ ఓ గంగారెడ్డి దగ్గరికి పోయి అడుగుదాం అని పొంతన లేని సమాధానం ఇచ్చారు,సొసైటీ కి సంబంధించిన గోదాముల గురించి మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య నిలదీయగా స్పందించిన సింగిల్ విండో చైర్మన్ గోదాముల నిర్మాణానికి 25 శాతం సబ్సిడీపై నాబార్డ్ నిధులు కేటాయించారని అయితే ప్రభుత్వపరంగా ఏమైనా నిధులు వస్తే వాటిని వినియోగించి గోదాముల నిర్మాణం చేపట్టే యువచనలో ఉండగా ప్రభుత్వ పరంగా ఎలాంటి నిధులు రాకపోగా సింగిల్ విండో పరిధిలో ఉన్న నిధులతో పెట్రోల్ బంకును నిర్మించుకున్నామని త్వరలోనే స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి గోదాంలనిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య మాట్లాడుతూ రెండు లక్షలలోపు రుణమాఫీ ప్రతి ఒక్క రైతుకు అయ్యేలా చర్యలు తీసుకోవాలని వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సొసైటీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీకి సంబంధించిన అన్ని నివేదికలను సీఈఓ శ్రీ వర్ధన్ రైతుల ముందు చదివి సభాముఖంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని అశ్విని, విస్తరణ అధికారి నాగరాజు, రుద్రంగి చందుర్తి సహకార బ్యాంకుల మేనేజర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు శ్రీహరి రెడ్డి, మొగిలి రవి, గుడిసె రమేష్, నగరం శంకర్, రైతు సంఘ నాయకులు, రైతులు,సింగల్ విండో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హామీద్

**సూర్య గంభీరావుపేట**




ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధన్ మంచి కార్యక్రమమని మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హామీద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్‌లో ఏఐసీసీ, పిసిసి అధ్యక్షుల పిలుపుమేరకు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కోఆర్డినేటర్ అవిస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మండల కోఆర్డినేటర్ వెంకటస్వామి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 6 గ్యారంటీలిలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ 42శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని రాజకీయ చరిత్రలో ఏ పార్టీ చేయలేని విధంగా రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, నాయకులు తిరుపతి గౌడ్, సురేష్ రాగ్, అంజిరెడ్డి, పరుశరాములు,బాలయ్యలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెస్ ఆఫీస్ ముందు నిరసన చేసిన అడవిపదిర గ్రామస్తులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో అధిక భకాయిలు చెల్లించమని కరెంట్ కనెక్షన్ కట్ చేయడంతో వీర్నపల్లి సెస్ ఆఫీస్ ముందు నిరసన చేశారు. ఈ సందర్బంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, జాలపెల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. అడవిపదిర గ్రామంలో అధిక భకాయిలు చెల్లించమని కరెంట్ కనెక్షన్ కట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో ఒక సెస్ అధికారి నిర్లక్ష్యం వల్ల ఎక్కువ భాకాయిలు కురుకుపోయి భాదితులకు భారంగా మారింది. దీనితో వేయిల రూపాయిలు భకాయిలు కట్టలేని పరిస్థితిలో ఉండడంతో అతన్ని సస్పెండ్ చేయడం జరిగిందని గతంలో ఈ సమస్యను పరిష్కారిస్తామని హామీని అధికారులు మరిచారని, సమస్యను పరిష్కారంచకుండానే అధికారులు శుక్రవారం కరెంట్ కనెక్షన్ కట్ చేయడంతో అడవిపదిర గ్రామస్తులు సెస్ ఆఫీస్ ముందు నిరసనకు దిగారని వారి సమస్యలతో పాటు మండలంలో పలు గ్రామాల్లో ఇదే సమస్య ఉందని దానిని పరిష్కారించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈకి వినతిపత్రం అందజేచేశారు. ఏఈ స్పందించి కట్ చేసిన కరెంట్ కనెక్షన్ పెట్టాలని సంభందింత హేల్పర్‌లకు ఆదేశించారు. సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడవిపదిర గ్రామస్థులు రాజవ్వ, పద్మ, దేవవ్వ, పూర్ణిమ, వనిత,ఎల్లవ్వ, పుష్ప, మంజుల, రాజవ్వ, రాజవ్వ, ప్రకాష్, క్రాంతి, జాషువా, కార్తిక్, మనోభిషేక్, విష్ణు, రాభిన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు

**సూర్య ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మహేష్ గితే బాబా సాహెబ్‌ను ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం కలిశారు. జనం కోసం జర్నలిస్టు అనే నినాదంతో ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ సభ్యులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గౌరి శంకర్, శ్యామంతులఅనిల్, సయ్యద్ షరీఫ్, కులేరి కిషోర్, చందు, రవికాంత్ పాల్గొన్నారు.

## అసెంబ్లీలో గోర్ బోలీ భాషకు ఆమోదం సంబరాలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో రాష్ట్ర ప్రభుత్వం చేర్చి అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు ఇండియా బంజార సంఘం అఖిల పక్షం జిల్లా నాయకులు బానోతు రాజు నాయక్ అధ్వర్యంలో టపాసులు కాల్చి సీఎం మంత్రులు చిత్రపటాలకు పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతు 75 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భాషకు ఆమోదం తెలపడంతో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఏఎంసి రాము నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, భూక్య గజన్ నాయక్, సంతోష్ నాయక్,మండల గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన ట్రాఫిక్ ఎస్సై రమేష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రానికి సిరిసిల్ల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అల్లం రమేష్ సందర్శించి ఆర్ఆర్ బి,బ్యాంకింగ్,యస్ యస్ సి శిక్షణ విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ తరగతులను బోధించడం జరిగింది. ఎస్సై అల్లం రమేష్ మాట్లాడుతూ తను చదువుకున్న స్థితి గతులను ఇప్పుడు వస్తున్న పేపర్ మోడల్, అర్థమాటిక్ అప్లికేషన్ మెథడ్,కరెంట్ అఫ్ఫైర్స్ విధానాలను పూర్తిగా విశ్లేషణముగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, కోర్స్ కోఆర్డినేటర్ హరీష్,ఫాకల్టీ నాగరాజు,సిబ్బంది సురేష్,దివ్య, ప్రసాద్,మురళి, వనితలు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మంత్రి పదవి ఇవ్వాలి

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా గడ్డ మీద అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడిగా ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందిన నాయకుడిగా విద్యాసంస్థల నిరుద్యోగ సమస్యల మీద పోరడై యోధుడు చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇవ్వాలని బోయినపల్లి మండల యువ నాయకుడు దయ్యాల రాజశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో పేపర్ బ్యాగుల తయారీపై శిక్షణా

**సూర్య చందుర్తి**



పర్యావరణ పరిరక్షణ.ప్లాస్టిక్ వినియోగం నివారణలో భాగంగా చందుర్తి మండలంలోని జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వృథ్ద పేపర్లను వినియోగించి పేపర్ బ్యాగులు, పేపర్ ఫైల్ తయారు చేయడంలో విద్యార్థులకుఆ పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయుడు మేడికాల అంజయ్య రెండు రోజులు శిక్షణనిచ్చాడు. విద్యార్థులు పలు రకాల బ్యాగులు, వివిధ రకాల పత్రాలు బధ్రపరచుకోవడానికి పేపర్ ఫైల్లను తయారు చేసి ప్రదర్శించారు. తమ గ్రామంలో ప్లాస్టిక్ బదులుగా పేపర్ బ్యాగ్లు, పేపర్ ఫైల్ వాడతామని చెప్పా రు. శిక్షణను అందించిన ఉపాధ్యాయుడు అంజయ్య మాట్లాడుతూ త్వరగా మట్టిలో కలిసిపోయే పేపర్ బ్యాగ్లు పర్యవరణానికి ఎంతో మేలు చేస్తాయని వీటి తయారికి ఎలాంటి ఖర్చు ఉండదు కావున విద్యార్థులకు అవగాహన కల్పిస్తే భావితరాలకు కలుష్య రహిత సమాజాన్ని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించవచ్చన్నారు. ప్లాస్టిక్ వలన మన దేశంలో ప్రతి యోట లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా త్వరగా మట్టిలో కలిసి పోయో పేపర్ బ్యాగ్‌లు, జూట్, బట్ట సంచులను విరివిగా వాడాలని ఉపాధ్యాయుడు అంజయ్య పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా శిక్షణను అందించిన ఉపాధ్యాయుడు అంజయ్యను ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు జావీద్, మహేశ్, శ్రీనివాస్, పద్మ, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సూర్య కోరుట్ల టౌన్**

చక్కెర ఫ్యాక్టరీ గురించి మాట్లాడే అర్హత కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.180 కోట్ల బ్యాంకు బకాయిలు కూడా చెల్లించడం జరిగింది.దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్యే సంజయ్ షుగర్ ఫ్యాక్టరీ కోసం అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు.కోరుట్ల నియోజక వర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం షుగర్ ఫ్యాక్టరీ గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఇప్పటివరకు 180 కోట్ల బ్యాంకు బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను కమిటీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ పున ప్రారంభం చేపట్టబోతున్నామని ఆయన అన్నారు.గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కోసం చేసిన అప్పు బకాయిలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని



గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 100 రోజుల్లోగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభింప జేస్తానని లేకుంటే ఆ గేటుకే ఉరి వేసుకుంటానని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం రాజకీయ లబ్ధి కోసమే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ప్రస్తావన తీసుకొస్తున్నారే తప్ప వారు చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా రైతులను,ప్రజలను పక్కదోవ పట్టించడం మానుకోని లేనిపోని అపోహాలను ప్రజల్లో, రైతుల్లో సృష్టించకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన హితవు పలికారు.

## సహకార సంఘానికి నూతనంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మంజూరు

**- సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి**

**సూర్య,రాయికల్**



రాయికల్ సహకార సంఘానికి నూతనంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మంజూరు అయినదని రాయికల్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి తెలిపారు.రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో సంఘం యొక్క వార్షిక ఆదాయం జమ ఖర్చుల వివరాలు వెల్లడించి, 2025-26 సం.నికి అంచనా బడ్జెట్,ఆదాయ వ్యయాలు ఆమోదించడం జరిగింది.ఈ సందర్బంగా సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యుల వాటాదనముపై 10% డివిడెండ్ సభ్యుల ఖాతాకి జమ చేయడం జరిగింది అని,సూక్ష్మ, దీర్ఘకాలిక అప్పులు ఉన్న రైతు సోదరులు సహజ మరణం చెందినచో వారికి దహన సంస్కారాల నిమిత్తం 4 గురు సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10000/-లు చొప్పున పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు.రాయికల్ సహకార సంఘానికి నూతనంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మంజూరు అయినదని,ఉత్సాహవంతులైన రైతులు ఇందులో సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు.సంఘ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మార్కండేయ,పాక్స్ వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, డైరెక్టర్స్ కొల్ల నారాయణ,పాలడుగు నరసింహారెడ్డి,గుండ నరేష్,బోడ భూమరాజం,కుర్మ రాము,కైరం రమణ, ఇంచార్జ్ సీఈఓ కటుకం జగదీశ్,సంఘ సిబ్బంది,సభ్య రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**- మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా**

**సూర్య మెట్‌పల్లి**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని మెట్‌పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపారు.అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్చకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ యాసీన్, అబ్దుల్ ఇమ్రాన్, మహమ్మద్ అఫ్రోజ్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బత్తుల ప్రదీప్

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ సంఘం సమావేశంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా బత్తుల ప్రదీప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి బాబు, ఉపాధ్యక్షుడు దూల దుబ్బయ్య,గుమ్మడి స్వామి, కార్యదర్శి గుడివందుల లక్ష్మణ్, సహాయ కార్యదర్శి శ్రీరామ్ అంజయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలే అంజయ్య, మోదుంపల్లి అంజయ్య, ఉప్పులేటి నరేష్, పొనుగంటి రాజయ్య, ఆత్మకూరి చందు, దీకొండ మహేందర్, గొర్రె ప్రశాంత్,రాజయ్య, బొమ్మెన పురుషోత్తం,సుంకె ప్రకాష్, వినోద్, సీపెల్లి రాజేశం,న్యాతారి మెండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుని నియామకం

**సూర్య ఎండపల్లి**



జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు అందజేశారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పోలోజు శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందున, బీసీలను చైతన్య పరుస్తు,వివిధ బీసీ ఉద్యమాల్లో పాల్గొన్నందుకుగాను పోలోజు శ్రీనివాస్ ను ఎండపల్లి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ముసి పట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, నా నియమకానికి సహకరించిన ముసి పట్ల లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపుతూ, కొండపల్లి మండలంలోని అన్ని బీసీ కులాలను కలుపుకొని సామాజిక వర్గాన్ని చైతన్యవంతులను తెలియటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో ఆ సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం ముస్లిమ్ సోదరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, నాయకులు ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, యాకూబ్ హుస్సేన్, మహమ్మద్ జాఫర్,సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్లు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌కు ఎంపికైన రామకృష్ణ విద్యార్థులు


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఆర్మీ రిక్రూట్మెంట్ అగ్ని వీర్ - 2025 పథకంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కే.అంజి, కే.లక్ష్మణ్ ఆర్.నగేష్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ దేశ సేవకై ఆర్మీలో చేరడం గర్వంగా భావిస్తున్నామని, కళాశాలలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ద్వారా పొందిన శిక్షణ ప్రస్తుత ఎంపికలో తోడ్పడిందని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ సత్కరించారు. వీరు యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్,అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్జిని శంకుస్థాపనకు ఆహ్వానించిన జగిత్యాల బార్ అసోసియేషన్ బాధ్యులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేయ తలపెట్టిన క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొనవలసిందిగా హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఇ.వి. వేణుగోపాల్ ను జగిత్యాల బార్ అసోసియేషన్ బాధ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం హైకోర్టులో ఆయనను కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు డబ్బు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమి రమణ, సంయుక్త కార్యదర్శి జున్ను రాజేందర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి కొత్తపల్లి గంగ రాజంలు జడ్జిని మర్యాదపూర్వకంగా సన్మానించి,భూమి పూజ చేసేందుకు జగిత్యాలకు రావాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఇతర న్యాయవాదులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**సూర్య మేడిపల్లి**



మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసిన సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి అంబేద్కర్ సంఘం నాయకులు శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లురి లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్‌లను కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కావటం పట్ల ఆనందంగా ఉంది అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్,ఉమ్మడి మేడిపల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ బంగారు దీపక్, బీమారం మండల ఎంఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామిలు పాల్గొన్నారు.

## బీర్పూర్ సబ్ సెంటర్‌ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ

**సూర్య బీర్పూర్**




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌ను జగిత్యాల డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ సందర్శించి రికార్డుల తనిఖీ చేశారు. సబ్ సెంటర్ల తనిఖీల్లో భాగంగా బీర్పూర్ గ్రామంలోని సబ్ సెంటర్ లో రోగుల నమోదు సబ్ సెంటర్లో ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ సబ్ సెంటర్‌కు వచ్చే రోగుల రికార్డులు సరైన విధంగా మెయింటైన్ చేయాలని తగు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, డిస్టిక్ డిపిఎం ఓ రవీందర్, ఎన్కాస్ నాగరాజు, డాక్టర్ రాధా, హెచ్.ఎస్ కిషోర్ పవర్, హెచ్ ఎస్ శ్రీనివాస్, హెచ్ఎస్ తార, ఎమ్మెల్యే హెచ్ పి శిరీష ,సీత, ఏఎన్ఎం కళావతి లక్ష్మీదేవి, అల్ అశాస్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపిన ఇరికి మహేష్

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో శాతవాహన విశ్వవిద్యాలయకు అనుబంధంగా యూనివర్సిటీ లా కాలేజీ, యూనివర్సిటీ ఇంజనీరింగ్ సాంకేతిక కళాశాల అనుమతి ఏర్పాటుకు సంబంధిత జీవో 18,19 విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి, యూనివర్సిటీకి లా కళాశాలకు 23 కోట్లు మొదటి సంవత్సరం 60 సీట్లుతో, ఇంజనీరింగ్ కళాశాలకు 44 కోట్లు ఒక్కక బట్లో 60 సీట్లు మంజూరు కృషి చేసిన ఉమ్మడి జిల్లా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , బి సీ రవాణా శాఖ



మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ , రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ , యువజన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆనాడు 2008లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రం లో కరీంనగర్ జిల్లాకు యూనివర్సిటీ కోసం 200 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం కృషి చేసింది అన్ని బిఆర్ఎస్ పార్టీ అధికారంలో వున్న 10 సంవత్సరాలు రాష్ట్రంలో వున్న యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి ఒక వైస్ ఛాన్సలర్లను నియమించలేదు విద్యా వ్యవస్థకు తీరని నష్టం చేసిందని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని యూనివర్సిటీకు వి.సి లను, నిధులను నియమాకలు చేసింది అన్ని మాది ప్రజా ప్రభుత్వం అన్ని ఈ సందర్భ ంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కుదుపాక నిఖిల్, రాజ్ కుమార్, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ భీమాతో ధీమా

### -బాధిత కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత -మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగి మండలం కల్వచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖర. నరేందర్ కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య లత కు శుక్రవారం పెద్దపల్లి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి సహకారంతో 6నెలల క్రితం పోస్ట్ ఆఫీస్ వారి సహకారంతో ప్రమాద బీమా గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో చంద్రశేఖర నరేందర్ కుటుంబ పరిస్థితి తెలిసి పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని స్వయంగా వారి ఇంటికి తీసుకెళ్లి ఇన్సూరెన్స్ కావలసిన డబ్బులను కూడా తనే కట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు రెండు నెలల క్రితం చంద్రశేఖర నరేందర్ మృతి చెందగా అట్టి ఇన్సూరెన్స్ కట్టినందుకు పోస్ట్ ఆఫీస్ ద్వారా 2లక్షల



రూపాయలు బీమా పొందడం జరిగింది. ప్రస్తుతం రోజులలో అందరు కూడా అతి తక్కువ ప్రీమియంతో పోస్ట్ ఆఫీస్ లో బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. లత మాట్లాడుతూ మా స్వగ్రామం కల్వచర్ల కాకపోయి నప్పటికీ మా యొక్క కుటుంబ పరిస్థితి తెలుసుకొని లయన్స్ క్లబ్,సింగరేణి యువ బలగం, ఓసీపీ-2 రిలే ఏ కార్మికుల మిత్ర బృందం ద్వారా నిత్యవసర సరుకులు,ఆర్థిక సహాయం అందించారు. దీనికి తోడు పోస్ట్ ఆఫీస్ బీమా చేయించి రూ.2లక్షలు ఇప్పించిన గంట వెంకటరమణ రెడ్డి, పోస్ట్ ఆఫీస్ వారికి జీవితాంతం రుణపడి ఉంటాను ఆమె తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ పేద వారికి అందుబాటులో అతి తక్కువ ప్రీమియం తో బీమా సౌకర్యాన్ని పోస్ట్ ఆఫీస్ ద్వారా పొందవచ్చు అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాను. అడగగానే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఈరోజు ఒక కుటుంబానికి ఆసరాగా నిలిచిన పోస్ట్ ఆఫీస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట పద్మ,మాజీ ఉప సర్పంచ్ వేముకనకయ్య,లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ మేకల శరణ్య మారుతి యాదవ్ ,పోస్ట్ ఆఫీస్, సెంటినరీ కాలనీ ఎస్.పి.ఓ ఆదెపు.శివ, కల్వచర్ల పోస్ట్ మాస్టర్ నికిత,బూడిద రాజేందర్, దేవులపల్లి శంకర్ , బుస రాకేష్,హారిక తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

### -ఓసీపీ-2 లో పర్యటించిన డైరెక్టర్ ఎల్.వి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గనిని శుక్రవారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ సందర్శించారు. ముందుగా వారిని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఇతర



అధికారులు సన్మానించి స్వాగతించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉపరితల గని యొక్క ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం తదితర వివరాలను తెలుసుకొన్నారు. తదుపరి వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. యంత్రాల వినియోగంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు రూపొందించిన ప్రణాళికలు, తీసుకొంటున్న భద్రతా చర్యలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రోజు వారీ నిర్దేశిత మట్టి వెలికితీత, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. వేసవి కాలంలో పెరుగనున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారితో పాటు ఎస్వోటుజీఎం, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గుంజపడుగు.రఘుపతి ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.వి.ఎన్.ఏ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కనవేన.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, అధికారులు కోల శ్రీనివాస్, రవీందర్, ఆకుల.శ్యామల, తదితరులు ఉన్నారు.

## ధ్వంసమైనా తాగునీటి పైపులైన్ త్వరితగతిన పునరుద్ధరించాలి

### - జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుండి పొత్కపల్లి వరకు పందిళ్ళ మీదుగా నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులు చేపట్టడం వల్ల తరచూ దెబ్బతింటున్న



తాగునీటి పైపులైన్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య స్థానిక అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన పందిళ్ళ సమీపంలో మంచినీటి పైప్ లైన్ ను ఆయన పరిశీలించారు. భారీ వాహనాలు నడుస్తున్న సందర్భంగా రోడ్డు విస్తరణలో భాగంగా తాగునీటి పైపు లైన్ లు దెబ్బతింటున్నాయని వెంటనే రోడ్డు ప్రక్కన మరో పైపు లైన్ ను త్వరితగతిన నిర్మాణం చేసి గ్రామస్తులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో వేసవి కాల దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంపీఓ కిరణ్, మాజీ ఎంపీటీసీ రావి సదానందం తదితరులు ఉన్నారు.

## అనుమతి లేకుండా చెరువు మట్టి తరలిస్తే కఠిన చర్యలు

### - జెసిబి సీజ్... -మైనింగ్ ఏడి శ్రీనివాస్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అనుమతి కంటే మించి తీసి అక్రమంగా నిల్వ ఉంచిన చెరువు మట్టిని రుసుము చెల్లించకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడి శ్రీనివాస్ హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు శుక్రవారం మైనింగ్ ఏడి మట్టి కుప్పలను పరిశీలించారు. అక్కడే ఉన్న జెసిబి ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏ డి మాట్లాడుతూ 2022లో ఊర చెరువులో ఆరు ఇటుక బట్టీల యజమానులు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మట్టి తవ్వకాలకు పరిమితులతో కూడిన అనుమతులు ఇచ్చామని తెలిపారు. అక్రమ మట్టి కుప్పలను గుర్తించామని తెలిపారు. గతంలో అక్రమంగా తీసిన మట్టికి సుమారు 2.32 కోట్లు అపరాధ రుసుము వేశామని తెలిపారు. 2023లో పెనాల్టీ చెల్లించాలని డిమాండ్ నోటీసులు ఇచ్చినప్పటికీ ఇంతవరకు అపరాధ రుసుము చెల్లించలేదని తెలిపారు. ఆరు మట్టి కుప్పలను గుర్తించామని అన్నారు. గుర్తించిన మట్టిని సీజ్ చేశామని తెలిపారు. ఆయన వెంట ఆర్ ఐ రాజిరెడ్డి ఉన్నారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఏసీపీ రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరి కాలనీ లోని వాణి సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ పరిశీలించారు. పరీక్షా కేంద్రం



చుట్టూ పోలీస్ పెట్రోలింగ్ సరిగ్గా ఉందా! లేదా! పరిశీలించారు. జిరాక్స్ సెంటర్లను బంధు ఉన్నాయా! లేదా! తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్దకు అనుమతులు లేని వ్యక్తులు వస్తే వారిని అదుపులోకి తీసుకోవాలని స్థానిక బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులను ఆదేశించారు. పరీక్షలకు ఆటంకం ఎవరైనా కలిగించాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈయన వెంట రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్రకుమార్, ఏ.ఎస్.ఐ కొత్త వినోద్ ఉన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనృసింహ స్వామి జాతర వేలం ఏ రూ.3.08 లక్షలు

**సూర్య, జూలపల్లి**

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ శివారులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యోగానంద లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 4 నుండి13 వరకు జరుగునున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ఆవరణలో దుకాణాలు నిర్వహించుటకు శుక్రవారం ఏర్పాటు చేసిన వేలంలో రూ.3.08 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో సదయ్య తెలిపారు. లడ్డు,పులిహోర విక్రయాలకు రూ.1.62 లక్షలు, కొబ్బరికాయల విక్రయానికి రూ.70 వేలు, తైబజార్ రూ.31500,కొబ్బరి కుడుకుల పోగుకు రూ.36000, శీతల పానీయాల అమ్మకాలకు రూ.8500 మొత్తం వేలంపాట ద్వారా రూ.3.08 లక్షల ఆదాయం సమకూరడంతో జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జెండా గద్దకు నీళ్లు పడుతున్న బిఎంఎస్ నాయకుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినర్ కాలనీ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న బిక్యూ చెమర్రీస్ క్వార్టర్ ను బి ఎం ఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం కార్యాలయం కు కేటాయించారు ఈ క్రమంలో దీని ముందు జెండా ఎగరవేయడానికి



గద్దెను నిర్మించారు. ఈ కార్యాలయం ఇన్చార్జిగా ఉన్న బిఎంఎస్ యూనియన్ సెక్రటరీ, రిటైర్డ్ ఓసీపీ-2 ఉద్యోగి మామిడి స్వామి గద్దెకు నీరు పోస్తూ కానవచ్చారు. నూతన జెండా గద్ద నిర్మాణం కావడంతో క్యూరింగ్ కోసం ఆయన నీటిని ప్రతిరోజు పోస్తున్నాడు.

# సామాజిక అంశాలే ప్రేరణగా...

## - సమాజంలో జరిగే సంఘటనలే అక్షర రూపాలుగా - కళాకారుడిగా రాణిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి "వోదెల"

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆధునిక యుగంలో ఉరుకులు పరుగుల జీవితం లో జీవనోపాధి కోసం చేపట్టిన వృత్తికే న్యాయం చేయడానికి సగటు మనిషి అహర్నిశలు శ్రమి స్తున్న ప్రస్తుత తరుణంలో తాను చేస్తున్న ఉద్యో గానికి వన్నె తెస్తూనే కళారంగానికి దాసోహం అంటున్నారు జగిత్యాలకు చెందిన వోదెల గంగా ధర్. తాను చేస్తున్న ఉద్యోగంలో ఒత్తిడులను అవలీలగా ఎదుర్కొంటూ డిపార్ట్మెంట్లో ఉన్నతా ధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. తన లో ఇమిడి ఉన్న కళాకారుని చేతికి కలముగా మారి ఎన్నో కవితలు రాసి సాహిత్య రంగంలో శెబాష్ అనిపించుకుంటున్నారు వోదెల.

**- ఉద్యోగ బాధ్యతలు**

జగిత్యాల పట్టణానికి చెందిన వోదెల గంగాధర్ గ్రామీణాభివృద్ధి శాఖ లోని గ్రామీణాపేదరిక నిర్మూలన సంస్థలో 23 సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సంఘాలు ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ పథ కాలు అందేలా కృషి చేయడం, వారికి రుణాలు అందేలా చేసి, శిక్షణలు, అవగాహన కార్యక్రమా లు, వివిధ ఆదాయాభివృద్ధి యూనిట్లు కార్యక్ర మాలు పెట్టుకునేలా ప్రోత్సహించడం, తద్వారా వారిని ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయడం వివిధ సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పిం చడం, ఉమ్మడి జిల్లాలో పలు మండలాల్లో కమ్యూనిటి కో-ఆర్డినేటర్ గా,అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించి, ప్రస్తుతం జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల ఏపియంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**- కళాకారుడిగా ఎన్నో పురస్కారాలు**

కవిగా, రచయితగా ఎన్నో రచనలు చేస్తూ తోటి కళాకారులకు తన వంతు ప్రోత్సాహం ఇస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. అందులో ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకున్నారు. అందులో కొన్ని... హైదరాబాద్లో ప్రపంచ




తెలుగు మహాసభలో పాల్గొన్నారు.జగిత్యాలకి చెందిన కళాశ్రీ సంస్థ వారిచే కాళోజీ పురస్కారం అందుకున్నారు.మెదక్ జిల్లా ఏడుపాయల కళ సంస్థ వారిచే కవి రత్న పురస్కారం అందుకు న్నారు.జగిత్యాలలో కవయిత్రి మార విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏ దిశాకేగుదాం అనే జాతీయ స్థాయి కవి సమ్మేళనం విజయవంతంగా నిర్వ హించారు.కవి సాయంత్రం జాతీయ స్థాయి సోషల్ మీడియాలో గ్రూపు సభ్యులుగా ఉంటు 6 పర్యాయాలు పురస్కారాలు అందుకున్నారు. నిజామాబాద్,కరీంనగర్, వరంగల్, సూర్యాపేట, హైదరాబాద్, మెదక్, యాదాద్రి భద్రాద్రి, జగి త్యాల జిల్లాలో జిల్లా కేంద్రం, కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ ఇంకా పలు జిల్లాల్లో కవి సమ్మేళనం లో పాల్గొని పురస్కరాలు అందుకున్నారు. యాదాద్రి లక్ష్మీనర్సింహ క్షేత్రంలో జరిగిన యాదాద్రి కవి సమ్మేళనంలో పాల్గొని పురస్కారం అందుకున్నారు.ఇప్పటి వరకు సుమారుగా 80కి పైగా పురస్కారాలు అందుకుని పలువురి మన్ననలు అందుకుంటున్నారు.

**- ఉద్యోగ నిర్వహణలో**

ఉత్తమ ఉద్యోగిగా ఉమ్మడి జిల్లా నుండి 3, జగిత్యాల జిల్లా నుండి 3 పర్యాయాలు అవార్డులు అందుకున్నారు.మే నెల 2022 స్వీయ రచన



చేసిన "దాగి ఉన్న నిజం" అనే కవిత సంపుటి ని ప్రముఖ రచయితలచే, అప్పటి రాజకీయ ప్రము ఖులచే ఆవిష్కరణ జరిపించారు.కవి సాయంత్రం సోషల్ మీడియా సమ్మేళనం హైదరాబాద్లో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

**- విద్యార్థి దశ నుండే కళా రంగం వైపుకు**

గంగాధర్ ఇంటర్ చదివే రోజుల్లో కాలేజ్ వార్షికోత్సవల్లో రచనలు చేసి ప్రశంస పత్రాలు అందుకున్నారు. హైదరాబాద్లో పీజీ చేసే క్రమంలో పలు పత్రికలలో కవితలు అచ్చు వేయడం,ప్రముఖ కామర్స్ కాలేజి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కామర్స్-వాసవి కాలేజి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక సంచికలో కవితలు, వ్యాసాలు అచ్చు వేయడం తనలో ఇంకా రచనల పట్ల ఆసక్తి పెరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తల్లిదం డ్రుల దీవెనలు, శ్రీమతి కమల,ఇద్దరు కుమా రులు ప్రోత్సాహంతో అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు రచనలో రాణించడం జరుగుతుందన్నారు. కళారంగం మరుగున పడిపోకుండా ఉండటం కోసం నూతన కళాకారులను ప్రోత్సహిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తా అంటున్నారు.









## వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**సూర్య బీర్పూర్**




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రామచందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేడీసిసి చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసేందుకు పాలకవర్గాన్ని పొడిగించినందుకు ముందుగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం తరపున తీసుకున్న లోన్స్ అన్ని సకాలంలో చెల్లించాలని సంఘంలో డిపాజిట్లు చేయాలని రైతులను సూచించారు. సంఘం పరిధి లోని రైతులకు సహకార సంఘం ద్వారా ఎరువుల పై అవగాహన ఇఫ్కో వారి ద్వారా రైతులకు తగు సూచనలు చేస్తూ ఉపయోగించే విధానం గురించి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగూరు కే.డి సి.సి బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, ఇఫ్కో సంస్థ ఏరియా మేనేజర్ శ్రీధర్, కేడీసీసీబీ మెంబర్ మందాటి సాగర్, సంఘం పాలకవర్గ సభ్యులు పురిడి కొమురెల్లి, చెరుపురి సుభాష్ యాదవ్, వంగపల్లి కృష్ణారావు, చల్ల రాజం, చిగురు రాములు, నరిమెట్ల సతీష్ ,చిక్కుల రవీందర్, నాగేల్లి లచ్చవ్వ, పోదూరి పోశం,సరదా లక్ష్మీరాజు, సెక్రటరీ తిరుపతి వివిధ గ్రామాల రైతులు సహకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని మజీద్ ఆవరణంలో కాంగ్రెస్ శ్రేణులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మొదట ముస్లిం సోదరులు చేసిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు దసరా దీపావళి పండగలు హిందూ ముస్లిం అనే తేడా లేకుండా పండుగలు జరుపుకుంటారు అదేవిధంగా రంజాన్ కూడా పండగ రోజు అలైబలైతో ఘనంగా జరుపుకుంటారని మండల ముస్లిం సోదరులు అలాగే ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా కృపాకటాక్షాలు అంద రిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర నాయకులు, చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య,మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చిలుకల తిరుపతి, డైరెక్టర్లు మర్రి కృష్ణ, కత్తి శంకర్, నాయకులు దారం రామ చంద్రన్ మేకల గణేష్ వేల్పుల దేవస్వామి, భీమరాజు కనకరాజు, మరి లక్ష్మణ్, దేవుడు మల్లేశం, చిలుక భూమేష్, పోన్ చెట్టి తిరుపతి, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్లూరికి మంత్రి పదవి ఇవ్వాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టా నాన్ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి లు కోరారు. రెండు దశబ్దాలుగా ధర్మపురి నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తునే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు లక్ష్మణ్ కుమార్ పాటుపడుతున్నారని తెలిపారు. శుక్రవారం శోభారాణి, కిషన్ రెడ్డిలు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సిల్లో అతిపెద్ద జనాభా కలిగిన సామాజిక వర్గానికి చెందిన "అడ్లూరి"కి కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ లో బెర్త్ కల్పించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్గా పనిచేసిన అనుభవం లక్ష్మణ్ కుమార్ కు ఉందని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో 2023 ఎన్నికల్లో లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలు పొంది నిత్యం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కష్టించి పని చేస్తున్న నాయకునికి మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని కాంగ్రెస్ అధిష్టానం, సీఎంకు శోభారాణి, కిషన్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు.

## కౌన్సిలింగ్తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వ నాథం,వెల్మల ప్రకాష్ రావు,రాధ తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని మల్యాల,పెగడపల్లి, ధర్మ పురి,కోరుట్ల,మేడిపల్లి మండలాలకు చెందిన కొడుకులు, కూతుర్లను, కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషిం చక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడు కులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

## భక్తి సేవా బాలుడుని సన్మానించిన సేవా సమితి సభ్యులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని వీరపూర్ గ్రామా నికి చెందిన సోమ అభిలాష్ అనే బాలు డిని పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర అన్నదాన సేవా సమితి సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన అన్నదాన కార్యక్రమంలో నిత్యం సేవ చేసిన సందర్భంగా బాలుడు అభిలాష్ ను సన్మానించినట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. చిన్నతనం నుండే భక్తి భావంతో పాటు,సేవా భావాన్ని కలిగి ఉండడం అభినందనీయమని,బాలుడిని కన్న తల్లిదండ్రులు ధన్యజీవులని అభినం దనలు తెలిపారు.చిన్నతనం నుండే భక్తి భావంతో పాటు సేవా గుణాన్ని కలిగి ఉండి అందరికీ ఆదర్శంగా నిలవడం గమనార్హం అని బాలుడిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో దుబ్బ రాజేశ్వర స్వామి అన్నదాన సేవా సమితి సభ్యులు,వీరాపూర్ గ్రామ నాయకులు సోమ వెంకటేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ హుండీల లెక్కింపు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయం హుండీలను శుక్రవారం లెక్కింపు నిర్వహించారు. 3 నెలల హుండీ లెక్కింపులో ఆదాయం 2,03,292 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధి కారి నాగారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ లెక్కింపులో ఆలయ వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమౌళి, ఆలయ అర్చకులు, సిబ్బంది, సిరిసిల్ల సత్యసాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా యూ.డి.ఐ.డి కార్డుల ప్రక్రియ

**- వైద్య పరీక్షల విభాగంలో దివ్యాంగులకు వసతులు కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దివ్యాంగులకు జారీ చేయనున్న యు.డి.ఐ.డి కార్డుల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని యు.డి.ఐ.డి కార్డుల వైద్య పరీక్షల విభాగాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్





మాట్లాడుతూ యు.డి.ఐ.డి కార్డుల జారీలో భాగంగా వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే దివ్యాంగులకు వసతులు కల్పించాలని అన్నారు. ర్యాంపు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ అవసరమైన మిషనరీ టెక్నీషియన్ల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇదివరకే సదరం సర్టిఫికెట్ ఉన్న వాళ్లు యూ.డి.ఐ.డి కార్డుకు దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. వైద్య పరీక్షలకు హాజరు కావలసిన అవసరం లేదని తెలిపారు. సదరం లేకుండా ఉండి కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే ఆన్లైన్లో లేదా మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వారికి నిర్దిష్ట సమయం, తేదీ రోజున వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. వైద్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్ జారీ కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీన, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు..?

**- డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయాలి**
**- బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ, కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని, ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా?అని బిజెపి నాయకులు, తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని, అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగు నీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని,



ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే, డ్యామ్లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా? ఇదేమి కుట్ర? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు, మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు, కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి, ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు, ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి, వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్,సాయి, అనుది చారి, కుంభం అనిల్, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన

**- పోస్టర్ ఆవిష్కరణ చేసిన బీసీ సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హలో బిసి చలో ఢిల్లీ మేమెంతో మాకంత అనే నినాదంతో ఈరోజు తెలంగాణ చౌక్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో బీసీల పోరు గర్జన పోస్టర్, కరపత్రం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జన దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ న్యూఢిల్లీలో లక్షలాది మందితో బీసీల పోరుగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతే కాక రిజర్వేషన్లు ఎవరికి ఇచ్చే బిక్షం కాదు, బీసీల సామాజిక హక్కు అని తెలిపారు. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టలేదు, కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచలేదు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచడం లేదు చట్టసభలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం లేదు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించలేదు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించలేదు, బీసీలపై విధించే క్రిమినర్ను రద్దు చేయలేదు, జాతి జన గణన బీసీ కులగనన చేపట్టలేదు, పేరుకు మాత్రమే బీసీ ప్రధాని బీసీలకు అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న ఘన చరిత్ర వారికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే చలో ఢిల్లీ ఆందోళనలకు బీసీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, బియ్యని తిరుపతి, గుమ్మడి శ్రీనివాస్, వరాల నరేందర్, బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ, ఆధునిక విజ్ఞానాలను మేలవించాలి

**- ప్రొఫెసర్ ఆనంద కిషోర్ కోలా**

**సూర్య, హుజురాబాద్**

నేటితరం ప్రాచీన, ఆధునిక విజ్ఞానాల మేళవింపుతో నూతన భారతదేశం ఆవిష్కృతమవుతుందని వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద కిషోర్ కోలా అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ విజ్ఞానాన్ని నేర్చుకుంటూనే, ఆధునిక నైపుణ్యాలు అలవర్చుకున్నప్పుడే వికసిత భారత దేశం ఆవిష్కరించ బడుతుందని అన్నారు. నేను నుండి మనము, మనము నుండి విశ్వం అనే భావనలోకి వెళ్ళినప్పుడు యువ వికసిత భారత్ సాధ్యం అవుతుందని, ఇందుకోసం ప్రాచీన భారత వ్యక్తిత్వ వికాస సూత్రాలు, ఆధునిక పరిస్థితులకు అనువాయించినపుడే అది సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం శ్రీలంక,



యునెస్కో చాప్టర్ డైరెక్టర్, డాక్టర్ రీతావ్యాస్ నాగర్, హాంగ్ కాంగ్ సౌత్ ఇండియన్ రీజినల్ చాప్టర్ డైరెక్టర్, ఆడిలైడ్ యూనివర్సిటీ, ఆస్ట్రేలియా డాక్టర్ గీతా సింగ్, యూకే కార్డిఫ్ యూనివర్సిటి డాక్టర్ వెంకట భక్తవత్సలం, కారైకుడి అలగప్ప యూనివర్సిటీ డాక్టర్ అరుణాచలంలు ఆన్ లైన్ ద్వారా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందిరాదేవి, వ్యక్తిత్వ వికాస నిపుణులు అయితే ప్రకాశం, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ లింగారెడ్డి, మైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రేణుక, ఝాన్సీ రాణి, సుమలత, వి. స్వరూప రాణి, రమ, స్వప్న, పల్లవి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి వసంత నవరాత్రులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగునూరులోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఈనెల 29 శనివారం నుండి ఏప్రిల్ 6వ తేది వరకు వసంత నవరాత్రులు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు వంగళ లక్ష్మన్ తెలిపారు. ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6గంటలకు అమ్మవారికి ఫలపంచామృత విశేష అభిషేకం, మహా హారతి, ధ్వజారోహణం, 30న ఉదయం పుణ్యాహవాచనం, కలశ స్థాపన, విశేష హారతులు, ఉగాధి పండుగా సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ, సాయంత్రం వేదపండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరుగుతుందని ఆయన తెలిపారు. 3వ తేది గురువారం దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం పీఠాధిపతులు శ్రీ భారతి తీర్థ మహాస్వామిజీ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు, 6వ తేది ఆదివారం చండీహోమం, మహాపూర్ణాహుతి, విశేష హారతి జరుగుతుందని భక్తులు ఈ వసంత నవరాత్రులలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

**సూర్య జిమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించారు. శనివారం అమావాస్య సందర్భంగా,ఆదివారం ఉగాది సందర్భంగా,సోమ,మంగళవారాలలో రంజాన్ పండుగ సందర్భంగా మార్కెట్‌కు సెలవు ఉంటుందని కార్యదర్శి తెలిపారు. శుక్రవారం పత్తికి గరిష్టధర 7230 పలికింది. మార్కెట్కు 4 వాహనాలలో 93 క్వింటల పత్తిని రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు గరిష్ట ధర 7230,మోడల్ ధర 7100,కనిష్ట ధర 7000రూపాయలతో కొనుగోలు చేశారు. శుభ్రపరచి ఆరబెట్టిన పత్తిని మార్కెట్కు తీసుకువచ్చి మంచి ధర పొందాలని మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.

## నవోదయ ఫలితాలలో అక్షర విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కొత్తపల్లి**



2025-26 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో అక్షర హై స్కూల్,గోపాలరావుపేట ముగ్గురు విద్యార్థులు ర్యాంక్‌లు సాధించి సీట్లు పొందారు. ఇద్దరు 6వ తరగతిలో మోక్షశ్రీ, T.చైత్ర, ఒక్కరు 9వ తరగతికి గాను వేదశ్య సీట్లు సాధించారు. వీరిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యార్థులకు పూల గుచ్చం ఇచ్చి స్వీట్స్ తినిపించి అభినందించారు. బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మములో విద్యార్థులు, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్ల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు

**సూర్య, వీణవంక**

రంజాన పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని చల్లూరు శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, ఎస్ఐ రవి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమ శిక్షణ, దాతృత్వంతో పాటు ధార్మికచింతన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి ఖురాన్ చదవడం, ఇతరలుకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నారంటూ ముస్లిం సోదరులపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, మొహం జానీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, సోహెల్, హిజాజ్ పాషా, మధుసూదన్, గూడెపు సమ్మయ్య, కార్తీక్, సమ్మయ్య, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ రషీద్, తహశీల్దార్ సిబ్బంది, ఆర్ఐ లు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ చుట్టు ప్రక్కల నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యం సుమారు 17 క్వింటాళ్లు సేకరించి సిద్దిపేటకు తరిలిస్తున్న బొమ్మ స్వామిని, అశోక్ లేలాండ్ వాహనంని గుండ్లపల్లిలో పోలీసులు సీజ్ చేసినారు. కేసు నామోదు చేయడం జరిగింది.

# సత్ఫలితాలనిస్తున్న శుక్రవారం సభ

## - తగ్గుతున్న లోప పోషణ చిన్నారుల సంఖ్య - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ సత్ఫలితాలను ఇస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం కొక్కెరకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ నిర్వహణపై మహిళలకు అవగాహన వచ్చిందని, తద్వారా చిన్నారులు లోప పోషణ, మహిళల్లో రక్తహీనత తగ్గుముఖం పడుతోందని





అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కొక్కెరకుంట గ్రామంలో 71 మంది చిన్నారులు ఉండగా కేవలం ఆరుగురు పిల్లలకు మాత్రమే లోప పోషణ ఉందని తెలిపారు. వారిని కూడా సాధారణ స్థితికి తెస్తామని తెలిపారు. శుక్రవారం సభ ద్వారా సాధారణ ప్రసవాల పట్ల మహిళలకు అవగాహన పెరిగిందని అన్నారు. తమ పిల్లల లోప పోషణ, ఎత్తుకు తగిన బరువు ఉండడం వంటి అంశాలను తల్లిదండ్రులు ఈ సభ ద్వారా తెలుసుకొని పిల్లలకు బలమైన ఆహారం ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బు వృధా చేయకూడదని, కార్పొరేట్ కు ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో కొక్కెర కుంట అంగన్వాడీ నమోదును పెంచాలని తెలిపారు. గర్భిణీగా ఉన్న సమయంలో టీఫా స్కానింగ్ చాలా ముఖ్యమైనదని అన్నారు. మేనరిక వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి మహిళ క్యాల్షియం, ఐరన్ మాత్రలను తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మాత్రలు అందుబాటులో ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు ఉచితంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొక్కరకుంట అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సబిత కుమారి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల విజయవంతంలో ప్రతి ఒక్కరి కృషి ఉంది

## - భగవంతుడి ముందు అందరూ సమానమే - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో ఈ నెల 10 నుండి 22 వరకు జరిగిన బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి కృషి ఉందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బ్రహ్మోత్సవాల్లో సహకరించిన అన్నదాన దాతలు, పాత్రికేయులు, వివిధ శాఖల అధికారులకు, ఆలయ అర్చకులకు, ఉద్యోగులకు స్థానిక ఓల్డ్ టీటీడీలో శుక్రవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతవానికి సహకరించిన వారిని ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, ఆలయ ఈఓ తో కలిసి సన్మానించి జ్ఞాపికలను, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి సేవను మోసిన బోయిలకు 25 వేల రూపాయలను, దివిటీ మోసే నాయి బ్రాహ్మణులకు 5 వేల రూపాయలను వ్యక్తిగతంగా లక్ష్మణ్ కుమార్ అందజేసారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎక్కడ ఎటువంటి



ఇబ్బందులూ లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ సందర్భంగా వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో అన్ని శాఖల అధికారులు ఎంతో సమన్వయంతో పనిచేయడం జరిగిందని అన్నారు. తాను అసెంబ్లీలో ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో మాట్లాడుతూ సమాచారం తీసుకోవడం జరిగిందని, ఆలయ అర్చకులు, అధికారుల సలహాల మేరకు ఎన్నడూ లేని విధంగా మొదటి సారిగా స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయంలో కాకుండా బయట నిర్వహించడంతో భక్తులు, ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. భగవంతుడి ముందు అందరూ సమానమేనని స్వామి వారికి నిర్వహించే పూజాది కార్యక్రమాలు సమయానుకూలంగా జరగాలని, ఎవరికోసమో స్వామి వారి పూజాది కార్యక్రమాలు ఆలస్యం చేయరాదని అన్నారు. తను అధికారంలో ఉన్నన్నీ రోజులు స్వామి వారికి సంబంధించి పూజాది కార్యక్రమాలు సమయానుకూలంగా జరిగేది విధంగా చూడాలని ఆలయ ఈవో శ్రీనివాస్‌కు సూచించారు. గురువారం ఢిల్లీల్లో ఏఐసీసీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన డిసిసి అధ్యక్షుల సమావేశంలో తనకు మాట్లాడే అవకాశం లభించడం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సుల వల్లనేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్చకులు, కమిటీ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

## - శివాలయం అభివృద్ధికి రూ. 6 కోట్ల నిధులు కేటాయించండి - సింగరేణిలో మారుపేర్ల బాధితులకు న్యాయం చేయండి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం ప్రజల చిరకాల వాంఛ అయిన కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నందున వెంటనే కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పూర్తిచేసి ప్లాంట్ నిర్మాణ పనులను చేపట్టాలని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి కలిసిన రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ పరిస్థితులపై సుదీర్ఘంగా



చర్చించారు. ఇప్పటికే పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి అనేక సమీక్ష సమావేశాలు జరిగాయని, ఆ సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్కో, జెన్కోలలో పని చేస్తున్న ఆర్టి జన్స్‌ను గుర్తించాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. గోదావరిఖని పట్టణ శివా రున గోదావరి నది పక్కన ఉన్న జనగామ గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మారు పేర్ల బాధితులకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదకరంగా సిసి రోడ్ మధ్యలో గుంత

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో సీసీ రోడ్డు పై మధ్యలో గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం స్పందించడం లేదు. ప్రమాదాలు జరిగితే హడావుడిగా స్పందిస్తూ నిబంధన గుర్తు చేసుకునే అధికారులు వాటి



నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం అని అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. 13వ వార్డులో మహమ్మద్ రఫీ (బ్యాండ్), శ్రీగాద గట్టయ్య ఇంటి దగ్గర పెద్ద గుంత ఏర్పడి ప్రమాదంగా మారింది. అంతేకాకుండా ఆ గుంత లో నామమాత్రంగా మట్టి నింపడంతో రాత్రిలో ప్రయాణించే వాహనదారులకు మూల మలుపు దగ్గర ఉన్న గుంత కనబడకుండా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. గుంత దగ్గరకు వచ్చేవరకు వాహన దారులు గమనించకపోవడం ఒక్కసారిగా ఆ గుంతలో పడే ప్రమాదం ఉందని బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు జిట్టా కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి గుంత పూడ్చి వేయాలని, ఇలాంటివి జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పండుగలు ప్రజలు కలిసి మెలిసి జరుపుకోవాలి

**- ఏసిపి శ్రీనివాస్ జీ**

**సూర్య హుజురాబాద్**

మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని, విభిన్న మతాలవారు రాబోయే పండుగలు అన్ని కుల, మతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో కలిసిమెలిసి



జరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఉగాది,రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, పండుగలు ప్రజలంతా స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. హుజురాబాద్ డివిజన్‌లో ప్రజలు పండుగలను కుల మతాలకు అతీతంగా జరుపుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో మాదిరిగానే కుల మతాలతో సంబంధం లేకుండా పండుగలు జరుపుకోవాలని అన్నారు. పండుగల సమయంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. పండుగల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పలు ప్రాంతాలలో పోలీస్ పహారా కూడా ఉంటుందని అన్నారు. ప్రజలకు పోలీసు సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు అందిస్తానే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ జి. తిరుమల్ గౌడ్, పీస్ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**

**- రుద్రంగి పోలీస్ స్టేషన్, చెక్ పోస్టు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**సూర్య రుద్రంగి**

ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పోలీసులకు సూచించారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, జిల్లా సరిహద్దు చెక్ పోస్టును జిల్లా ఎస్పీ



మహేష్ బి గీతే సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పని తీరు, స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరుచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, బెట్టింగ్ యాప్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో



మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి లో అప్పన్నపేట సహకార సంఘం ముందంజ

## -సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని అప్పన్నపేట సహకార సంఘం అభివృద్ధిలో ముందంజలో ఉందని సింగిల్విండో చైర్మన్ చింతపండు సంపత్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 130 వ సర్వసభ్య సమవేశము శుక్రవారం సంఘ కార్యలయ అవరణలో చైర్మ్న అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ముఖ్య ఎజెండా అంశాలు అధ్యక్షులు రైతులకి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కుసుమ మూడు కోట్ల సోలార్ ప్రాజెక్ట్ వర్క్ సంఘం ద్వారా నిర్వహించుట, మరియు సంఘ పరిధిలోని కనగర్తి గ్రామ శివారులో ఉన్న భూమిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుట, సంఘ కార్యాలయంలో ఉన్న గోదాంలో ఫ్లోరింగ్ చేయించుట, సంఘ సభ్యులకు సంఘ లాభాల నుండి 10% డివిజన్ ఇచ్చుట, సంఘంలో లోను తీసుకున్న బకాయి ఉన్న సభ్యుడు మరణిస్తే వారి కుటుంబానికి సంఘం నుండి 10000 రూపాయలు ఇచ్చుట, సంఘంలో ఉండి చనిపోయిన సంఘ సభ్యుల సభ్యత్వం రద్దు చేయుట, లాంటి కార్యక్రమాలు తీర్మానించారు. కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర



ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించిన కారణంగా, ఎర్రం మల్లారెడ్డి శాలువాతో సన్మానించి మెమొంటో బహుకరించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చింతపండు సంపత్ మాట్లాడుతూ సంఘంలో ఉన్నటువంటి గోల్డ్ లోన్ గ్రామాకి 6000 పెంచడం జరిగిందని, పీఎం కుసుం డెవలప్మెంట్ లో రాఘవపూర్ గ్రామంలో భూమి ఇవ్వడం జరిగిందని, సంఘ పరిధిలో గల కనగర్తి గ్రామంలో ఒక్క ఎకరం భూమి కలదని, ఆల్రెడీ కనగర్తి గ్రామంలో గోదాం నిర్మించుకోవడం జరిగిందని, సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఇండియా ఆయిల్ వారి నుండి ఒక పెట్రోల్ పంప్ కు అనుమతి లభించిందని, త్వరలోనే అది కూడా నిర్మిస్తామని, శిధిలావస్థలో ఉన్న సంఘంలోని గోదాం కు మరమ్మతులు చేస్తామన్నారు. రాగినేడు గ్రామంలో మరో గోదాం నిర్మించుకోవడం జరిగిందని త్వరలోనే దాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నిర్వహించిన పనులు కనగర్తి గ్రామంలో 91 లక్షల తోటి ఎకరం భూమి తీసుకొని 30 లక్షల తోటి గోదాం నిర్మించుకోవడం జరిగిందని, రాగినేడు గ్రామంలో 20 లక్షల తోటి గోదాం నిర్మించుకోవడం జరిగిందని, ఈ సొసైటీ పరిధిలో మూడు గోదాములు, ఒకటి సూపర్ మార్కెట్, మరియు గోల్డ్ లోన్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో... ప్రాథమిక సహకార సంఘం అప్పన్నపేట డైరెక్టర్లు మండల రాజిరెడ్డి, లోకిని శారద, ఆరె తిరుపతి, రాఘవపూర్ డైరెక్టర్లు తాడిశెట్టి సదయ్య, మొల్మూరి గోపాల్, రంగాపూర్ డైరెక్టర్లు, కొత్త వెంకటమ్మ, గుండు వెంకటేశం, కాసులపల్లి డైరెక్టర్ దాసరి చంద్రారెడ్డి, ఫలితం డైరెక్టర్ మాదాసు పుష్పలత, కనగర్తి డైరెక్టర్ ఎల్లంకి స్వామి, రాగినేడు డైరెక్టర్లు సోమచంద్రయ్య, చింతపండు మల్లయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, సహకార సంఘం అప్పన్నపేట సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మాదిగ అసోసియేషన్కి గృహ సదుపాయాన్ని కల్పించాలి

## - సీఎండీ బలరాంకు మాదిగ ఉద్యోగుల వినతి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

సింగరేణి సంస్థలో సమావేశాలు నిర్వహించుకోవడానికి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్కి సింగరేణి వ్యాప్తంగా కంపెనీ గృహ సదుపాయాన్ని కల్పించాలని సంస్థ సీఅంట్ఎండీ ఎన్. బలరాంను కలిసి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు గురు వారం హైదరాబాదులోని సింగరేణి కార్యాలయంలో ఆయనను కలిసి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సింగరేణి వ్యాప్తంగా మాదిగ ఉద్యోగులకు కార్యక్రమాల సమీక్ష కొరకు కంపెనీ గృహ సదుపాయాన్ని సమకూర్చాలని కోరారు సింగరేణిలో మిగతా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లకు ఏ విధమైన రాజ్యాంగపరమైన గౌరవాన్ని సమకూరుస్తున్నారో అదే మాదిరిగా మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ కూడా



కల్పించాలని, సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ ఆమోదం మేరకు మాదిగ ఉద్యోగుల రూల్ ఆఫ్ రిజర్వేషన్ మిగతా మౌలిక సూత్రాల పరిశీల నిమిత్తం ఎస్సీ మాదిగ చీఫ్ లైజన్ ఆఫీసర్ను నియమించాలని కోరారు. అదే విధంగా మిగతా సింగరేణి క్షేత్రస్థాయిలో అన్ని ఏరియాలకు అధికారులను నియమిస్తూ సింగరేణి యజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించిన తొమ్మిది శాతం మాదిగ ఉద్యోగుల ఉపసంఘాలకు అభివృద్ధి, ఉద్యోగ మాలిక సూత్రాలకు అనుగుణంగా మాదిగ ఉద్యోగుల వినతిని పరిశీలించవలసినదిగా ఆమోదించవలసినదిగా కోరడం జరిగిందన్నారు. సింగరేణి అభివృద్ధి కొత్త గనుల సాధించుట కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన వ్యవహారాల మంత్రి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకపోగలమని సింగరేణి అభివృద్ధితోపాటు యువతకి ఐటీ రంగంలో అవకాశాలు పెంపొందించే విధంగా ముందుకు వెళ్లుతున్నామన్నారు ఆనంతరం సీఅంట్ఎండీ సానుకూలంగా స్పందిస్తూ డైరెక్టర్ కు వినతి పత్రాన్ని పంపడం జరిగిందన్నారు. ఈ వినతి పత్రాన్ని అందించిన వారిలో మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోప్పదండి దుర్గాప్రసాద్, కురి రాజేశ్వరరావు, బొంకూరి మోహన్, గడ్డం శ్రావణ్ కుమార్, ఎంఎం కృష్ణ, ఎ.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బందెల రాజశేఖర్ కు స్నేహితుల ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కుడికాలు కోల్పోయాడు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ లో 1998-99 పదవ తరగతి మిత్రబృందం కాల్వ శ్రీరాంపూర్ లో చదివిన మిత్రుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కుడికాలను కోల్పోయిన సీనియర్ పాత్రికేయుడు బందెల రాజశేఖర్ కుటుంబానికి భరోసాను కల్పిస్తూ క్లాస్మేట్స్ తరఫున శుక్రవారం స్వగ్రామం చిన్న రాతుపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న వారి కుటుంబాన్ని పరామర్శించారు. మిత్ర బృందం తలవకొంత డబ్బులను పోగు చేసి 20 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ ద్వారా జమ చేశారు. చిన్ననాటి స్నేహితులకు రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శించిన వారిలో తంగళ్ళపల్లి ప్రవీణ్. సెలవేన రవి. కత్తుల రాజేందర్. కాని గంటి రాజేందర్. అల్లంల దేవేందర్ యాదవ్. రానవేన శ్రీనివాస్. ఓల్లాల రాజేందర్. బండారి చంద్రకళ. మోసం నిర్మల మిత్ర బృందం తదితరులు డిపాజిట్ చేసి భరోసాను కల్పించారు.

# లింగ నిర్ధారణ జరిపి ఆబార్షన్లు చేయడం చట్టారీత్యా నేరం

## - జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




లింగ నిర్ధారణ జరిపి ఆబార్షన్లు చేయడం చట్టారీత్యా నేరమని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని గైనకాలజిస్టులకు ఆబార్షన్ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర ప్రాంతాల్లోని స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసి ఆడ పిల్ల అని నిర్ధారణ జరిగితే గర్భ విచ్చిత్తి కోసం ఆసుపత్రులకు వస్తుంటారన్నారు. అందువల్ల ఆబార్షన్ కోసం వచ్చే వారిని పూర్తిగా విచారించిన తరువాతనే ఆబార్షన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ సుమన్ రావు, జిల్లాలోని వివిధ ఆసుపత్రుల గైనకాలాజిస్టులు పాల్గొన్నారు

# సాగుకు శ్రీపాద సాగర్ నీరు 2 టిఎంసి

## - మండు టెండల్లో రైతులకు శ్రీపాద సాగర్- 2 టిఎంసి సాగునీరు
## - 12 ఏండ్ల చరిత్రలో తొలిసారి 30 రోజులుగా అందుతున్న నీరు
## - ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీధర్ బాబుకు రైతుల కృతజ్ఞతలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలో మండు టెండల్లో రైతులకు శ్రీపాద సాగర్ ప్రాజెక్టు నుండి 2 టిఎంసీ సాగునీరు అందుతుంది. రైతుల పంటలు ఎండిపోకుండా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశంతో అధికారుల పర్యవేక్షణలో 12 ఏండ్ల చరిత్రలో ఏనాడు అందని విధంగా 30 రోజులుగా నిరంతరం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు-2 టిఎంసి ద్వారా సాగు నీరు అందుతున్నాయి. ముత్తారం మండలంలోని మచ్చుపేట, మైదంబండ, హరిపురం, కేశనపల్లి, దర్యాపూర్, అడవి శ్రీరాంపూర్ గ్రామాలకు సాగునీరు అందించాలని గత నెల రోజుల క్రితం రైతులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరగా వెంటనే స్పందించిన మంత్రి రైతుల పొలాలు ఎండిపోకుండా నిరంతరం సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించడంతో అధికారుల పర్యవేక్షణలో 12 ఏళ్లలో ఎన్నడు లేని విధంగానే గత 30 రోజులుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తున్నారు. దీంతో రైతులు పంటలు ఎండిపోకుండా సాగు నీరు అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు, సహకరించిన శ్రీను బాబుకు, నాయకులు చొప్పరి సదానందంకు, బాలాజీ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పది

## - వైద్యసాయం అందించడం అభినందనీయం
## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ 8 వ కాలనీ హనుమాన్ నగర్ లోని జనతా గ్యారేజీ కార్యాలయంలో 40వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కొంద్ర మాధవి స్టాలిన్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యబృందంచే గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండె పోటు అనే సర్వ సాధారణమైందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్రమంలో వైద్యసాయం అందించేలా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు గుండెపోటుపై అవగాహన కల్పించడంతోపాటు వారికి ఉచిత పరీక్షలు చేయించాలనే ఆలోచన గొప్పదన్నారు గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యవంతమైన జీవతం గడుపాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య శిభిరంలో పాల్గొని పేదలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు, కార్యక్రమం లో %సతీ%. కోడం ప్రవీణ్, మూకిరి రాజు, గుడెల్లి రాంచేందర్, మారెపల్లి శ్రీను, తాళ్ళ నరేందర్, పాషా, శ్రావణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## -కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి


**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని చెప్పున్నప్పటికీ సమస్యల పరిష్కారం పూర్తిస్థాయిలో నోచుకోవడం లేదని ప్రభుత్వం పై దుయ్య బట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నేను పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టిన బిజెపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని , రైతు రుణమాఫీ , ఫసల్ బీమా యోజన అమలు , రైతు భరోసా , అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి దీక్షా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింద న్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసింద న్నారు. ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి , ఎన్నికల తర్వాత ఎగవేతల ను నమ్ముకొని , కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ , రైతాం గాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్లే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది కూడా రుణమాఫీ చేయలేదన 70% మందికి



ఎగ్గొట్టారని ఆరోపించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలియజేయాలని, ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక రైతు భరోసా విషయంలో కూడా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఎండలు మండిపోతుం డడంతో, పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా నీటిని విడుదల చేయలేని పరిస్థితులు ఏర్పడడంతో రైతుల పంటలు ఎండిపోయి, నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. అకాల వర్షాలు , వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడటం లేదా...? రైతులను ఆదుకునే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతుల సమస్యల ను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదని, దొందు దొందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన బిజెపి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, యాదగిరి , కర్ర సంజీవ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర నాయకులు బాస సత్యనారా యణ, గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు, బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట రెడ్డి , బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి ,ఎర్రబెల్లి సంపత్ రావు , బొంతల కళ్యాణ్ చంద్ర , బింగి కరుణాకర్, అలు వేలి సమ్మిరెడ్డి, చొప్పరి జయశ్రీ, మడుగురి సమ్మి రెడ్డి, దుర్శెట్టి సంపత్ , కటకం లోకేష్ , ఏన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ తాజా మాజీ కార్పొరేటర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు , మోర్చల బాధ్యులు, మండల అధ్యక్షులు , కార్యకర్తలు, నాయకుల తో పాటు రైతులు పాల్గొన్నారు.

# నేటి యువతే దేశానికి విలువైన సంపద

## - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగు తున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్స వశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునీల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు




చేసుకోవాలన్నారు., సమాజ హితవును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్ర మాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవ చ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించా రు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ , ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథు లుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## నూతన పంచాంగం ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నూతన పంచాంగాన్ని గురువారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల ప్రద్యోతాచారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాలలో పంచాంగ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్,గౌరవ అధ్యక్షులు మరింగట్టి కొండమచారి,ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలకృష్ణమాచారి, గొంగల్లా రవి కుమార్,చర్లపల్లి సీతారాములు,పంచరత్నాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కుట్టు శిక్షణ పరీక్ష నిర్వహించిన ఆర్.ఎస్.కే

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతీ మహిళా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందాలని వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడుతామని ఆర్.ఎస్.కే సంస్థ నిర్వాహకులు రేండ్ల శారద– కుమారస్వామి తెలిపారు. శుక్రవారం ఆర్.ఎస్.కే ఆపన్నహస్తం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ రెండవ రోజు పరీక్ష నిర్వహించారు.రేండ్ల శారద కుమారస్వామి దంపతులు తమ స్వంత ఖర్చులతో మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల కొరకు న్యాక్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. ఆర్.ఎస్.కే ఆపన్నహస్తం ద్వారా మొత్తం 300 మందికి శిక్షణ నిర్వహించగా శుక్రవారం రెండవ బ్యాచ్ 30 మందికి పరీక్ష నిర్వహించి భోజన సౌకర్యం కల్పించారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి క్యాంపు కార్యాలయంలో మండలంలోని 81 మంది లబ్ధిదారు లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం లో తహశీల్దార్ నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీని వాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ అధికార ప్రతినిధి పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హమాలీలకు దడ్వాయిలకు లైసెన్సులు అందించిన చైర్మన్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హమాలి దాడువాయి కార్మికుల సంబంధించిన లైసెన్సు లను రెన్యువల్ చేయడానికి పాలకవర్గం లేక కొద్ది రోజులుగా వారు ఇబ్బంది పడుతున్నారు విషయాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లారు సానుకూ లంగా స్పందించిన వారు హమాలి దాడువాయి కార్మికులకు తక్షణమే లైసెన్సులు జారి చేయవలసిందిగా ఆదేశించారు శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను చేతుల మీదుగా హమాలి దాడువాయి కార్మికులకు లైసెన్సులను అందజేసినారు హమాలి దాడువాయి కార్మికులు చైర్మన్ ను ఘనంగా సత్కరించి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సోదరుల శ్రేయస్సు కోసం కార్మిక సోదరుల కోసం బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని రైతు సోదరులకు కార్మికులు ఏ సమస్య వచ్చినా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా హమాలి దాడువై సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు హమాలీ దాడువాయి కార్మికులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర పై క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలి

### -ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి ప్రజా భవన్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకై నిర్వహించే "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" యాత్ర మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, అంబేద్కర్ పట్ల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సహా బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసనగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతీ గడప గడపకి ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి దేశాన్ని ముక్కలు చేయాలన్న బిజెపి నాయకుల ఆలోచన విధానాన్ని, వారు దేశ భద్రతపై చేస్తున్న అంతర్గత దాడిని వివరించాలని పిలుపు ఇచ్చారు.మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు పాదయాత్రలో పాల్గొని రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ,మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె లో సింగరేణి కార్మికులు పాల్గొనండి

## -నాలుగు లేబర్ కోడ్ ల అమలు ను వ్యతిరేకిద్దాం -ఏఐటియుసి అధ్యక్షులు 'వాసిరెడ్డి'

**సూర్య-గోదావరిఖని**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనా లని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ య్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం తమ హక్కులను సాధిం చేందుకు అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని, ఆ చట్టాలను కేంద్రం లో ఉన్న బిజేపి ఎన్.డి.ఎ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ఆ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మే 20 న దేశవ్యాప్త సమ్మె కు అన్ని కార్మిక సంఘాలు పిలుపు ఇచ్చినట్లు ఆయన వివరిం చారు. ఇందులో భాగంగా సింగరేణి లో కూడా దేశ వ్యాప్త సమ్మె ను




విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. దేశానికీ ఆదాయం ఇస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దీని వల్ల దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని.. లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం పోరాటలకు సిద్ధం కావాలని కార్మికులను కోరారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో బొగ్గు వెలికి తీసే పనులను కాంట్రాక్టర్లకు అప్పగించవద్దని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లందు, కోయగూడెం ఓసిపి, సత్తుపల్లి ఓసిపి లను ప్రైవేటు కు ఇచ్చిన వాటిని రద్దు చేసి సింగరేణి కి ఇవ్వాలని, తాడిచెర్ల-2, భూపాలపల్లి లోని వెంకటాపూర్-2 గనులను వేలం లో వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని, మణుగూరు ఓసిపి-2 ను ఎక్స్టెన్షన్ చేయాలని, గోలేటి-1, మాదారం-1 గనులను ప్రారంభించాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల డిమాండ్ లను వెంటనే అమలు చేయాలని, గుర్తింపు సంఘం ఏఐటియుసి తో పాటు అన్ని కార్మిక సంఘాలు కలిసి యాజమాన్యం కు సమ్మె నోటీసు త్వరలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని మరో మారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, సయ్యద్ సోహెల్, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, పొన్నాల వెంకటయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి, ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి విరమింప చేశారు. సామూహిక ప్రార్థన చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. 30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు. ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి



హాజరయ్యారు. ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు హమీద్, జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్, హబిబ్ ఖాన్, జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్, దారుల్ కైర్ అధ్యక్షులు సయీద్, లతీఫ్ అహ్మద్, రాయల్ రహీం, ఖలీల్, మతిన్, బదియొద్దీన్, ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంబి గార్డెన్ లో ముస్లిం సోదరులకు, పక్కనే ఉన్న డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరీమణులకు దాసరి మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తా విందులో పెద్ద ఎత్తున పట్టణంలోని మైనార్టీ సోదరులు, సోదరీమణులు మరియు వివిధ మసీదుల మౌల్ సాబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సయ్యద్ మొబినొద్దీన్, జావిద్, ఉప్పు రాజ్ కుమార్, ఖదీర్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ రఫీయొద్దీన్ (రఫ్) , మొకీం, ఆదిల్ ఖాన్, తౌఫిక్, రిజ్వాన్, జహీర్, జుబేర్, రఫీ ఉల్లా ఖాన్, ముభాషీర్, అథిక్, మునీర్, అఫ్జల్ బాబా, మొకీం, సయ్యద్ యజాజ్, డాక్టర్ అజీజ్, ఫహీం, వెన్నమ్ రవీందర్, ఖాదర్, సల్లు తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు బండారి శ్రీనివాస్, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, గుర్రం అనిల్ కుమార్, గొట్టెముక్కుల శ్రీనివాస్, బొడ్డుపల్లి రామ్మూర్తి, రామగిరి చంద్ర మౌళి లతో పలువురు నాయకులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు చిహ్నం విభిన్న మతాల జీవనం

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా కఠిన ఉపవాస దీక్షలను పాటించడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాలు సోదర భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా ఉంటారని, ఇటువంటి మంచి పరిణామం దేశ సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుదన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన పరిశోధనకు గాను కుడికాల సదానందం కి శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం. సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో " సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పి.హెచ్ డి పట్టాని పొందినందుకు చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపతి రెడ్డి

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలలో 41 మంది న్యాయవాదులు ఓటు హక్కు



వినియోగంచుకున్నారు. అధ్యక్ష స్థానానికి మేకల తిరుపతి రెడ్డి, పడాల శ్రీరాములు పోటీపడగా మేకల తిరుపతి రెడ్డి 31 ఓట్లతో అధ్యక్షుడు గా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా బోయిని భూమయ్య, ఉపాధ్యక్షులుగా అవునూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బొబ్బిలి శ్యాం, లైబ్రరీ కార్యదర్శిగా గుడ్ల వెంకటేష్, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పబ్బతి లక్ష్మి కాంతరెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాస రావు, ఆకారపు సర్వోత్తమ్ రెడ్డి, టీకే సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, ఆరెల్లి రాము, వంగల యుగేందర్ రెడ్డి, రుద్రారపు నరసయ్య, దొడ్డిపల్లి సూర్యనారాయణ లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించారు.

## కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది

**సూర్య కోనరావుపేట**

కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని పీసీసీ కోఆర్డినేటర్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ అవేజ్ అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు షేక్



ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిసిసి కో ఆర్డినేటర్ ఆవేజ్,మండల ఇంచార్జి గడ్డం నర్సయ్య మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఏఐసీసీ పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యకర్త పాదయాత్రలో పాల్గొని దేశ స్వాతంత్రం కోసం రాజ్యాంగ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ బీజేపీ విభజన రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగలి వెంకన్న,ప్రభాకర్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,జిల్లా కార్యదర్శులు చందనగిరి గోపాల్ ,గోట్టే రుక్మిణి, బొర్ర రవీందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, , గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బోనమెత్తిన కోరపల్లి యాదవ కులస్తులు

### -భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి పూజలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పోచమ్మ తల్లి బోనాల పండుగను కోరపల్లి యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో యాదవ



సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే బోనాల సందర్భంగా ప్రతి ఇంటి గడప నుండి పోచమ్మ తల్లి బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ వందలాది మంది మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండడంతో పాటు పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహిళల నృత్యాలు డప్పు చప్పుళ్ల మధ్య డిజె సాంగ్ లతో నృత్యాలు చేస్తూ గ్రామంలో నడిబొడ్డున కొలువుదీరిన భూలక్ష్మి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకుని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యాదవ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ తల్లి బోనాలకు కుటుంబ సభ్యులందరూ తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

# ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణము లోని షాది ఖానా ముస్లిం కమ్యూనిటీ హాల్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొని, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్రంగా, ఉపవాస దీక్షతో కొనసాగిస్తారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణుల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని అన్నారు.జగిత్యాల నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో మస్జీద్, షాది



ఖాన,అశురఖాన,ఖబరస్తాన్ ల అభివృద్ధి కోసం గతంలో నిధులు మంజూరు చేయటం జరిగిందని గుర్తు చేశారు.ముస్లిం,మైనారిటీలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మైనార్టీ గురుకుల పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు పెంచి,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,వసతి కల్పనను ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కుల మత తేడా లేకుండా అందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ తహసిల్దార్ ఖయ్యుమ్,ఎంపిడిఓ చిరంజీవి,మాజీ మున్సిపల్ చైర్మెన్ మోర హనుమాండ్లు,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం,రాజేశం,నాయకులు ఇంతియాజ్, మున్ను, సొహెల్,బాబా,మోకిద్,శంశీర్,శాకిర్, ఇర్ఫాన్,నయిం,కౌన్సిలర్లు,నాయకులు,మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సెంటీనరీ కాలనీ ఇఫ్తార్ విందులో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీనుబాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల కేంద్రంలోనీ సెంటీనరీ కాలనీ మజీద్ సమీపంలో మంథని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ ముస్త్యల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎం. అవినాష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు వేడుకలలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం మౌలాన అలీచే



సర్వమానావవళి శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రత్యేక దువా నిర్వహించగా,దుద్దిళ్ళ శ్రీను బాబు భక్తిపూర్వకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతా యని కులమాతాలకు అతీతంగా సమాజంలోని అందరూ ప్రేమ, సౌహార్దంతో కలిసివుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోట.చంద్రయ్య, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి,ఎండీ మంజూర్,కండే పోచం, రామగిరి మండల ముస్లిం సోదరులు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఘనంగా "ఇల్యూమినేట్ -2025" వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ఇల్యూమినేట్- 2025 ( ఏ జర్నీ ఆఫ్ టాలెంట్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ )పేరిట ఒక వైభవమైన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల



చైర్మన్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా పిల్లల అద్భుతమైన ప్రతిభ ను వెలికితీయడం, మారుతున్న సమాజంలో సోషల్ మీడియా ప్రభావాన్ని అవగాహన చేయడం, తల్లిదండ్రుల పాత్రను వివరించడం అనే అంశాలపై కేంద్రీకృతమైంది. పిల్లలు తాము కోరుకున్న వృత్తిని స్వేచ్ఛగా ఎంచుకోవ డంలో తల్లిదండ్రులు ఏ విధంగా మద్దతునివ్వాలి అనే సందేశాన్ని స్కిట్ , సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఆడియన్స్‌కు చేరువ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని, పిల్లల ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ వి. కుమారస్వామి, ప్రైమరీ హెచ్‌ఎం ఆర్. ధనలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఘనంగా మాస శివరాత్రి పూజలు

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థాన మునకు అనుబంధ దేవాలయ మైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో



మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్వామి వారికి రుద్ర నమకం చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం, పురుష సూక్తం తో మహా లింగార్చన, హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండి తులు పణతుల వెంకటరమణ శర్మ, మధు శంకర్ శర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, కాసర్ల వంశీ, పెండ్యాల రాజేష్ శర్మ, కొరిడె శంకర్ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ బొజ్జ సంపత్ కుమార్, రాజగోపాల్ శర్మ సాయికుమార్, సిబ్బంది అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న మైలారపు భూమన్నకు ఘన సన్మానం

**సూర్య ధర్మపురి**

ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మైలారపు భూమన్నను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానిం చారు. మార్కెట్ కమిటీ చైర్మన్



చిలుముల లావణ్య లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నందు శు క్రవారం ఏర్పాటు చేసిన భూమన్న ఉద్యోగ విరమణ కార్యక్రమానికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, ధర్మపురి రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, ప్రజా ప్రతినిధులు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జగిత్యాల జిల్లా ఇతర మార్కెట్ కమిటి కార్యదర్శులు, మార్కెట్ కమిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజీత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన కొంతం శ్రావణ్ కమాన్ నుండి జెండా కూడలికి వెళ్లే మార్గంలో తన మొబైల్ ఫోన్ ను శుక్రవారం పోగొట్టుకున్నాడు. అదే సమయంలో కమాన్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహి స్తున్న ఎస్ఐ రజనీకాంత్ కు మొబైల్ ఫోన్ దొరకడం తో వెంటనే గుర్తించి శ్రావణ్ కు తిరిగి అందజేశాడు.దీంతో పోగొట్టుకున్న చరవాని ని తిరిగి అందజేసినందుకు సంతోషం వ్యక్తం ట్రాఫిక్ ఎస్ఐ రజినీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపాడు.

# జ్యోతిష జ్ఞాన రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ మునుగోటి రమేష్ కుమార్ శర్మ కి విజయవాడలో ఉగాది పురస్కారాలు సందర్భంగా వేదిక్



ఆస్ట్రాలజీ 15 వ కాంక్లేవ్ నందు "జ్యోతిష జ్ఞాన రత్న" బిరుదును అందజేశారు.దీనిని పురస్కరించుకొని మెట్ పల్లి శ్రీ గురుదత్త బ్రాహ్మణ యువజన సేవా సంఘం,కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. నేటితరం యువకుల్ని కూడా మంచి జ్యోతిష్యులుగా తీర్చిదిద్దాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు డివిస్కే ప్రసాద్,ఉపాధ్యక్షులు గిరిధరి శర్మ,ప్రధాన కార్యదర్శి మోహన్ కృష్ణ, కోశాధికారి రవికుమార్ శర్మ,సభ్యుడు శరత్చంద్రశర్మ లు పాల్గొన్నారు.

# ఢిల్లీ దీక్షలకు మద్దతుగా రిలే దీక్షలు

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 31న ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల కోసం ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజ య్ చేస్తున్న ఆమరణ నిరా హార దీక్ష మద్దతుగా హుజురాబాద్ లో రిలే నిరాహార దీక్షలు చేపడు



తున్నట్లు బిసి ఆజాది ఫెడరేషన్ నాయకులు తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ లో వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అసెంబ్లీలో చేసిన తీర్మానం పార్లమెంట్ లో ఆమోదం పొందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి మద్దతుగా హుజురాబాద్ లో రిలే దీక్షలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్వగ్రామంకు గల్ఫ్ కార్మికుని మృతదేహం

**సూర్య గన్నేరువరం**

గల్ఫ్ కార్మికుడు లింగంపల్లి మొండయ్య అలియాస్ గత్తర మొండయ్య మృతదేహం స్వగ్రామం గునుకుల కొండాపూర్ గ్రామానికి శుక్రవారం చేరుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గల్ఫ్ కార్మికుడు గత మూడు తారీకు రోజున మరణించినాడని గ్రామ స్తులు,వాళ్ళ కుటుంబ సభ్యులు వినతి పత్రం ఇచ్చి మృతదేహాన్ని త్వరలో ఇండియాకు తెప్పించాలని



కోరడం జరిగింది. వెంటనే వారు స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించే దిశగా ప్రయత్నాలు చేశారు. మృతదేహం గ్రామానికి చేరుకోగానే గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు శోకసముద్రంలో గ్రామం మునిగిపోయింది. ఈ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి పేద కుటుంబం ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కూలి పని చేసుకుని జీవిస్తున్నారు వీరు రజక కుటుంబానికి చెందినవారు వీరికి ఉండడానికి కూడా సరిగా ఇల్లు కూడా లేదు వీరిని అన్ని రకాల ఆదుకోవాలని గునుకుల కొండాపూర్ మాజీ సర్పంచ్ బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ కోరారు. ఈ అంతిమయాత్ర లో న్యాయవాది లింగంపల్లి నాగరాజు లింగంపల్లి అనిల్ లింగంపల్లి సమ్మయ్య నేలపట్ల సత్తయ్యనరేష్ హరీష్ రాజు ఎల్ఐసి కనకయ్య పెద్ద ఎత్తున యూత్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ కుటుంబానికి అండగా నిలబడి యాత్రలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రుల వ్యాఖ్యలు అభ్యంతరకరం

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర మాజీ మంత్రులు పి. హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి లు ట్రాన్స్ జెండర్ లపై చేసిన అనుచిత వ్యాఖ్యలు అభ్యంతరకరమని, ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం హుజురాబాద్ లో ట్రాన్స్ జెండర్లు నిరసన ప్రదర్శన చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ తమను అవమానపరిచిన మాజీ మంత్రులు ఇద్దరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్ మాత కమ్యూనిటి అధ్యక్షురాలు రొంటాల కుమారి, హరిత, రవళి, సత్య, విజ్జి, శ్రీవల్లి, రాజీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# భవన నిర్మాణ కార్మికులు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు

**సూర్య మెట్‌పల్లి**

దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికల కోసం 'సంక్షేమ నిధిని' ఏర్పాటు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధంగా చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏసవేణి గణేష్ మాట్లాడుతూ. భవన కార్మికులకు అన్ని సంక్షేమ ప్రయో జనాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ చలో ఢిల్లీ భాగంగా 'భవన కార్మికులు పార్లమెంట్ మార్చ్ నిర్వహించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల భవనకార్మికులు సంక్షేమ బోర్డు లు విధిగా కార్పస్ఫండ్ వసూలు చేసేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని డిమాండ్ చేశారు. భవన కార్మికల బతుకులు జీవన స్థితిగతుల్లో మార్పులు తీసుకురావ డంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. భవన కార్మికుల సంక్షేమ బోర్డులను బలోపేతం చేయాలని సంక్షేమ బోర్డుల ద్వారా




నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ చర్యలు చేపట్టాలని, సంక్షేమ బోర్డుల్లో ఎఐటియుసితోపాటు, కేంద్ర కార్మికుల సం ఘాల ప్రతినిధులను నియమించాలని డిమాండ్ చేశారు. భవన కార్మికులకు ప్రతినెల 6వేల రూపాయల పెన్షన్ చెల్లించాలని, ఇ.ఎస్.ఐ. సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్ర చట్టం 9. రూల్స్ 281 (ఎ) ప్రకారం భవన కార్మికలకు పండుగల అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి సారధ్యంలోని ఎన్డియేప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని,విధ్వంసం చేస్తందని ఆరోపించారు. కార్మికుల హక్కులపై ఉక్కు పాదం మోపుతూ, కార్మిక తిరోగమనవిధానాలను అనుసరిస్తుందని మండిపడ్డారు. 44 చట్టాలను 4 కోట్లకుగా మార్చి,కార్మిక చట్టాలు ధ్వంసం చేస్తుందని ధ్వజమెత్తారు. కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోకుండా యూనియన్లు పెట్టుకునే హక్కులను లేకుండా బిజెపి ప్రభుత్వం చట్టాలను మార్చివేసిందని ఆరోపించారు. దేశ సంపదను కార్పొరేట్, పెట్టుబడిదారులకు సంపన్న వర్గాలకు దోచిపెడుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేటిపరం చేస్తూ, పెట్టుబడిలను ఉపసంహరిస్తూ కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అమలు చేస్తున్న కార్మికుల తిరోగమన విధానాలు తిప్పి కొడుతూ, భవన కార్మికుల హక్కులు, డిమాండ్లు, చట్టాలు, అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రమాద వశాత్తు చనిపోయిన నిర్మాణ కార్మిక కుటుంబానికి రూ.10 లక్షలు, అంగ వైకల్యం చెందితే రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళ రాంబాబు,రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు కడరీ రాములు, కాన్సిల్ మెంబర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మేరకు ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై సిహెచ్.చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి.రవీందర్ కుమార్ -1850, ఏఆర్ ఎస్ఐ లు కె. రాజయ్య, అహ్మద్ ఆలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ.రమేష్ -2389 ను పోలీస్ కమిషనర్ పూలమాల, శాలువాతో సన్మానించి జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందుతున్న అధికారులు అభినందనీయులని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగవిరమణ అనంతరం ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నిరంతరం యోగ, వయసుకు తగిన వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించి, శేష జీవితం కుటుంబ సభ్యులు, పిల్లలతో హాయిగా, ఆనందంగా గడపాలని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరింటెండెంట్ లు మనోజ్ కుమార్, సంధ్య, కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం తో పాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని బోర్నపెల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.ముక్తేశ్వర్ మాట్లాడుతూ కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై,డ్రిప్ పరికరాలను బిసి,సన్న చిన్న కారు రైతులకు 90 శాతం,ఎస్సీ,ఎస్టి రైతులకు 100 శాతం సబ్సిడీ, ఓసి రైతులకు 80శాతం సబ్సిడీ మీద అందించడం జరుగుతుందనీ రైతులకు తెలియజేసారు.ఆయిల్ పామ్ తోట నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి సంవత్సరనికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు రైతుకు ఇవ్వబడునని తెలిపారు.ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ.20,878 ఉందని, ఎకరానికి ప్రతి సంవత్సరం కనీసం రూ.1లక్ష నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు.లోహియా కంపెనీ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బి.రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ కొత్తగా చేపట్టే రైతులకు పంట సాగు గురించి వివరించారు.అదేవిధంగా ఇదివరకే పంట సాగు చేపట్టిన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ నెలకొలపుతున్నామని,రైతు పండించిన గెలలని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ కొనుగోలు చేసి,రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయబడునని తెలిపారు.ఇట్టి సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్,నాయకులు రాజు,ఆంజనేయులు,కొల శ్రీనివాస్,భూమేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో నూతనంగా తహాసీల్దార్ కార్యాలయం నిర్మించడానికి రూ.50 లక్షల డీ.ఎం.ఎఫ్.టీ నిధులతో మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా శనివారం శంకుస్థాపన చేయనున్నారు. తదుపరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద మీటింగ్ పాల్గొంటారు. మధ్యాహ్నం 12.00 గంటలకు రామగిరి మండలంలో నూతనంగా తహాసీల్దార్ కార్యాలయం నిర్మించడానికి రూ.65 లక్షల నిధులతో, రామగిరి కస్తూర్బా (కేజీబీవీ) పాఠశాల అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్ వాల్ కోసం రూ.67 లక్షలతో మంత్రి శ్రీధర్ బాబు చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు మంథని లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద డీ.ఎం.ఎఫ్.టీ నిధుల నుండి 4.5 కోట్లతో నూతనంగా ( ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆఫీసేసు కాంప్లెక్స్) అన్ని ప్రభుత్వ కార్యాలయం ఒకే ఆవరణలో నిర్మించడానికి మంత్రి చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు. జడ్పీ.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలలో రేనోవేషన్ కోసం రూ.30 లక్షల నిధులు సంబంధించి పనులు, ముత్తారం కస్తూర్బా(కేజీబీవీ) పాఠశాల పనుల కోసం రూ. 35లక్షలతో, ముత్తారం మోడల్ స్కూల్ పనుల కోసం రూ.80 లక్షలతో శంకుస్థాపన చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు మహాదేవ్ పూర్ మండలంలోని జామ మజీద్ వద్ద ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొంటారు.

# ప్రమాదాల నివారణ పై అవగాహన పెంచండి

## -మైనింగ్ డీడీఎంఎస్ బానోత్ వెంకన్న సూచన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 వకీల్ పల్లి గనిని మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ బానోతు వెంకన్న తనిఖీ చేశారు. ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, ఎల్.హెచ్.డీ యంత్రాల పని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీ లో రక్షణ పై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణ పై ప్రణాళిక ను తయారు చేయడం పై, సంబంధిత అధికారులకు, సూపర్వైసర్ లకు శిక్షణ ను ఏర్పాటు చేయాలని డిడిఎంఎస్ మైనింగ్ బానోతు వెంకన్న సూచనలు సలహాలు ఇచ్చారు.వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్, సర్వేయర్ రహమత్ అలీ పాల్గొన్నారు.

# పెనాల్టీ లపై సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా సివిల్ కాంట్రాక్టర్లు గత కొన్ని రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. పెనాల్టీలు విధించడంపై కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హౌస్ కీపింగ్, సివిక్ మెయింటెనెన్స్, స్పీలేజ్ కోల్, ఇతర మ్యాన్ పవర్ టెండర్లలో కోతలు విధించడంపై భారీగా నష్టం వాటిల్లుతుందని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఒక్క కార్మికుడు రాకపోతే ప్రతిరోజు 300 రూపాయలకు పైగా పెనాల్టీలు వేయడంతో లాభం కన్నా నష్టం ఎక్కువ వాటిల్లుతుందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సింగరేణి వ్యాప్తంగా టెండర్లు వేయకుండా బహిష్కరిస్తున్నారు. యజమాన్యం స్పందించి ఈ విధానము రద్దు చేయాలని ఆర్జీ-3 కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వనం రామచంద్రరావు యజమాన్యం ను కోరారు.

# జాతీయ స్థాయి గుర్తింపు పొందిన చొప్పదండి సహకార సంఘం ఆదర్శం

## -ఇంచార్జి లక్ష్మణచారి

**సూర్య, చొప్పదండి**




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి 74వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘ కార్యాలయంలో పర్సన్ ఇంచార్జి ముమ్మడి లక్ష్మణా చారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 2023- 24 సంవత్సర వార్షిక నివేదికలను సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి చదివి సభ్యులకు వినిపించగా వారు ఆమోదించారు.ఈ సందర్భంగా పర్సన్ ఇంచార్జ్ లక్ష్మణాచారి మాట్లాడుతూ చొప్పదండి సంఘం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మంచి పేరు సంపాదించుకుందని అన్నారు.దీని అభివృద్ధికి విశేషకృషి చేసిన గత పాలకవర్గాలకు, అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. 2023-24 సంవత్సరానికి గాను రైతులకు వారి వాటాధనం పై 10 శాతము డివిడెండు శుక్రవారం రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే సొసైటీ సిబ్బందికి ఒక నెల జీతం బోనస్ గా ఇవ్వడానికి చర్చించి ఆమోదించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి మల్లయ్య, కోస్న తిరుపతి రెడ్డి సత్తు నర్సయ్య, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నూతన పంచాంగం ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నూతన పంచాంగాన్ని గురువారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాలలో పంచాంగ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్,గౌరవ అధ్యక్షులు మరింగట్టి కొండమచారి,ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలకృష్ణమాచారి, గొంగల్లా రవి కుమార్,చర్లపల్లి సీతారాములు,పంచరత్నాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తా

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ జర్నలిస్టుల ప్రధాన సమస్య ఇళ్ల స్థలాల విషయంలో తాను గతంలో ఇచ్చిన మాటకే కట్టుబడి ఉన్నానని, మొదటి ప్రాధాన్యతగా తీసుకొని జర్నలిస్టుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సింగాపూర్ లోని ప్రణవ్ నివాసంలో జర్నలిస్టులు కలిశారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పిన విధంగానే సమస్యను త్వరలో పరిష్కరిస్తారని



హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ మీటర్ల కేటాయింపు కోసం హుజురాబాద్ ట్రాన్స్ కో డిఈ తో ఆయన మాట్లాడారు. విద్యుత్ మీటర్లు బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్, పోతరాజు సంపత్, తాటిపాముల దేవేందర్, నాగవెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

**- ట్రాన్స్ కో డిఈ ని కలిసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్**

హుజురాబాద్ జర్నలిస్టులుగా సాధించుకున్న ఇళ్ల స్థలాలలో ఇల్లు కట్టుకున్నామని, వెంటనే కట్టుకున్న ఇళ్లకు విద్యుత్ మీటర్లు అందించాలని ట్రాన్స్ కో డిఈ కి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే వాటిలో తాము ఇల్లు కట్టుకున్నామని, ఇంటి నెంబర్ ఆధారంగా మీటర్లు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన డిఈ ఇదే అంశంపై పై అధికారులకు తెలియజేసి నిబంధనల ప్రకారం మీటర్లు ఇప్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కోరం సుధాకర్ రెడ్డి, నంబి భరణి కుమార్, చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, రవీందర్ రెడ్డి, మాచర్ల రాజు, సమ్మెట సతీష్, పబ్బ తిరుపతి, అజీమ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రంలో ఉగాధి, శ్రీ రామనవమి వేడుకల నిర్వహణ

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 6 వరకు 8 రోజుల పాటు ఉగాది, శ్రీరామనవరాత్రోత్సవములు నిర్వహించనునట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6.30 నుండి శ్రీస్వామివారలకు, శ్రీసీతారామచంద్రస్వా మి, పరివార అనుబంధ ఆలయాలయందు ప్రత్యేక పూజలు నిర్వహించనన్నట్లు తెలిపారు. మార్చి 30 ఆదివారము రోజున ఉదయం గం.9.00లనుండి స్వస్తి పుణ్యాహవాచనము ఋత్విగ్వరణము శ్రీస్వామివారికి పరివార అనుబంధ ఆలయములయందు ప్రత్యేక పూజలు నిర్వహణ, ఉదయం10.15.నిలకు పంచాంగ పూజ సాయంత్రం గం.4.30 ని లకుపంచాంగ శ్రవణము, పండిత సన్మానము నిర్వహించబడునని అన్నారు. రాత్రి గం.8.00 నిలకు శ్రీస్వామివారు పెద్దసేవపై ఊరేగింపు, ఏప్రిల్ 04 శుక్రవారము నుండి 06 ఆదివారం వరకు (3) రోజుల పాటుభక్తోత్సవము హవనము కార్యక్రమము నిర్వహించబడునన్నారు. ఉదయము గం.11.55 ని.ల నుండి శ్రీసీతారామచంద్ర స్వామిలకు దివ్య కళ్యాణోత్సవము, (భక్తోత్సవము) నిర్వహించబడునని అన్నారు. తదుపరి పూర్ణాహుతి కార్యక్రమము నిర్వహించబడునని తెలిపారు. సాయంత్రము రథోత్సవము, రాత్రి డోలోత్సవము (వసంతోత్సవము) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణనే కాంగ్రెస్ పార్టీ విధానం

**- వి. ప్రణవ్**

**సూర్య, వీణవంక**




దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి పార్టీ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐసిసి పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ రెండు నుండి గ్రామస్థాయి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని, దీంట్లో ప్రతి కార్యకర్త పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ బయట బిజెపి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని, దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, ఏఎంసి డైరక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్, సునీల్,గ్రామ శాఖ అధ్యక్షులు ఒరెం శ్రీనివాస్, సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి దేవేందర్, ఐలయ్య యాదవ్, మహిళా మండల అధ్యక్షురాలు విజయ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, ఎన్ఎస్ యుఐ యూత్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**- 33 ఏళ్లుగా ముస్లీమ్ లకు ఇఫ్తార్ విందు**

**- నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**



మత సామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతిక అని జాతీయ నంది అవార్డు గ్రహీత మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ప్రతి ఏడాది మాదిరిగానే మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా అతి పవిత్ర రంజాన్ మాసంలో ఆఖరి శుక్రవారం ముస్లింలకు జామ మజీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు.ముస్లీమ్ సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని అల్లాహును కోరుకున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం..

**- మండల కోఆర్డినేటర్ బొడ్డు రాములు..**

**సూర్య బోయినపల్లి**




ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం పాదయాత్రలు బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల్లో అమలు చేయడానికి బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం శుక్రవారం బోయినపల్లి మండల కేంద్రంలోని చెన్నడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మనికి మండల కో ఆర్డినేటర్ గా బొడ్డు రాములు హాజరై మాట్లాడుతూ వచ్చే నెల ఏప్రిల్ 2వ తారీకు నుండి మండలం లో అన్ని గ్రామాల్లో పాదయాత్రలు చేయబడును కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రాజ్యాంగం పట్ల అనుసరిస్తున్న తిరుకు నిరసనగా ప్రతి గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## సభ్యులు లేకుండా తీర్మానాలు ఎలా చేస్తారు

**- భాజపా నాయకులు**

**సూర్య బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు రాధాకృష్ణ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో సొసైటీ కార్యదర్శి విట్ఠల్ జమ ఖర్చులను సభ్యులకు తెలియజేశారు. సభలో సభ్యులు లేనప్పుడు తీర్మానాలు ఏ విధంగా ఆమోదిస్తారని భాజాప నాయ కులు ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఎక్కడ కూడా ఎకరం 55 లక్షలు లేకున్నా భరంగెడిగి గ్రామంలో 55 లక్షలు పెట్టి స్థలం కొనుగోలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. సభలో సభ్యులు లేకుండా డైరెక్టర్లతోనే సమావేశం నడపడం పద్ధతి కాదని తెలిపారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు ఇంగు రాములు, పోగు పాండు, సంజీవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి కోతపై పలు సూచనలు చేసిన ఎల్లారెడ్డి సొసైటి చైర్మన్ ఏగుల నర్సింలు

**సూర్య ఎల్లారెడ్డి**



వరి కోత సమయంలో రైతులు వరి గింజ పూర్తిగా తయారు అయిన తరువాత మాత్రమే పంట కోతలు కొయ్యాలి అని అంతేగాని మార్కెట్లో సీరియల్ కోసం పూర్తిగా గింజ తయారు కాని పంటను కోసి నష్టపోకూడదు.అని సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు శుక్రవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ వరి కోత సమయంలో వరి కోత మిషన్ ఫ్యాన్ 18-20 అర్‌పియమ్ పెట్టి కోత కోయించాలి.తద్వారా వడ్లల్లో ఉన్న, పొల్లు అనేది గాలికి కొట్టుకపోవడం వలన వడ్ల నాణ్యత పెరుగుతుంది.కోతల సమయంలో వడ్లలో ఏ విధమైన చెత్తాచెదారం మట్టి గడ్డలు రాకుండా రైతులు జాగ్రత్తగా చూసుకోవాలి అని అన్నారు. రైతులు పంట కోసిన తర్వాత వడ్లను కుప్ప పోసి అంతే 3 నుండి 4 రోజులు ఉంచకుండా కుప్పపోసిన రోజు గాని మరునాడు గానీ వెంటనే వడ్లను ఎండ పోయాలి లేనిచో వడ్లు వేడెక్కి గింజ రంగు మారే అవకాశం వుంటుందని అన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం 2 లక్షలు ఏకకాలంలో ఇవ్వాలి

**సూర్య,లింగంపేట్**



ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం 2 లక్షలు రానివారికి ఏకకాలంలో ఇవ్వాలని నల్లమడుగు సొసైటీ డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. నశుక్రవారం లింగంపేట్ మండలంలోని నల్లమడుగు సొసైటీలో సొసైటీ సుప్పాల రమేష్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు.ఈ నెల 31 తో దీర్ఘకాలిక రుణాలు ఓటిఎస్ ముగుస్తుందని చిన్న సన్నకారుల రైతుల బాధలు దృష్టిలో ఉంచుకొని జూన్ 30 వరకు ఓటిఎస్ పొడిగించాలని మహాసభలో డైరెక్టర్లు తీర్మానించారు.ఈ మహాసభలో కొత్తవారికి క్రాప్ లోన్ ఇస్తూ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వకుండా సొసైటీ ద్వారా నడపాలని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఇట్టి తీర్మానాలను డైరెక్టర్లు రైతులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహిపాల్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు నారాయణ,శ్రీనివాస్,బాగాయ్య,సురేందర్,రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం

**సూర్య రాజంపేట**



భారతీయ జనతా పార్టీ రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై బీజేపీ దృష్టి కోణం అంశంపై బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ ఎన్నికలు ఒకే సారి నిర్వహించడం వల్ల ఆర్థికంగా ఎంతో ఖర్చు ఆదా అవుతుందని, రాజకీయ పార్టీలకి, పోటీ చేసే అభ్యర్థులకి కూడా ఆర్థికంగా ఖర్చు తక్కువ అవుతుంది అని అన్నారు. కాంగ్రెస్ , ఇతర ప్రతి పక్షాల నేతలు కూడా ఎన్ని కుట్రలు చేసినా దేశానికి ఉపయోగ పడే ఈ బిల్లును రాబోయే వర్షాకాల సమావేశాలలో యెట్టి పరిస్థితుల్లో బిల్లు ఆమోదం పొంది రామోయే ఎన్నికలు జమిలీ ఎన్నికలే జరుగుతాయని అన్నారు. ప్రజలకు ఉన్న అపోహలు తొలగించక పోతే ప్రతిపక్షాల ఆరోపణలు నిజం అని ప్రజలు అనుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విపుల్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంధ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు సాయిరెడ్డి, రాములు, సంతోష్, సతీష్, రమేష్, నరేష్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశంకు అన్యాయం

## - ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

**సూర్య కరీంనగర్ టౌన్**

దక్షిణ భారతదేశానికి అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుందని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.శుక్రవారం కరీంనగర్ లో ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు .అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి దక్షిణాదిపై దాడి అని ప్రస్తావించడం జరిగిందన్నారు. వారం రోజుల క్రితం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, నాయకులతో చెన్నైలో ఒక సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం గత కొద్ది రోజుల నుండి డీలిమిటేషన్, పార్లమెంటు నియోజకవర్గల పునర్ విభజన కార్యక్రమంపై పార్లమెంటులో చర్చ ప్రారంభించడం వలన దక్షిణ భారతదేశముకు అన్యాయం జరుగుతుందని చర్చ



ప్రారంభమైందన్నారు. ఇప్పుడు మనం అనుకుంటున్న ఐదు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లోని కొంత ప్రాంతం చత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రాలలోని 70% భూభాగాన్ని దక్షిణ భారతదేశంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. కావున ఈ సబ్జెక్టు (దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుంది) పై మాట్లాడే మేధావులు రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు పైన ఉదహరించిన ప్రాంతాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లు భవిష్యత్తులో జరుగు సమావేశాలకు పైన ఉదాహరించిన ప్రాంతాల వారిని సమావేశాలకు ఆహ్వానించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కూడా తాను రచించిన స్టేట్స్ అండ్ మైనార్టీస్ అనే గ్రంథంలో దక్షిణ భారతదేశంపై ఉత్తరాది పెత్తనం భవిష్యత్తులో ఉండకూడదని అంశంపై పలు సూచనలు అప్పుడే చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ చివరలో హైదరాబాదులో దక్షిణ భారతదేశం అంటే అనే అంశంపై ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో సెమినార్ ను ఏర్పాటు చేస్తామని కొరివి వేణుగోపాల్ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో శ్రీరాముల కిషన్, తాళ్ల వెంకటేష్, సిగిరి శ్రీధర్,నల్లల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు రైతుల కొరకు పని చేయాలి

## - రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి - సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సహకార సంఘాలు రైతులకు క్షేమానికి పని చేస్తూ రైతులకు సేవలు అందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. రైతులు సహకార సంఘం నుండి తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించాలని తెలిపారు.ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్‌లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా



చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇప్పటికే సహకార సంఘాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని,ప్రైవేటుకు దీటుగా రైతులకు పెట్రోల్,డీజిల్ అందిస్తున్నామన్నారు. రైతులకు పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుందన్నారు.త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు.వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి,పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,అందె స్వామి,కూతురు రవీందర్ రెడ్డి,చాడ శ్రీధర్ రెడ్డి,డిసిఓ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి వనజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షబ్-ఎ-ఖాదర్ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలో షబ్-ఎ-ఖాదర్ వేడుకలు గురువారం రాత్రి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు.కమాన్ పూర్ తదితర ప్రాంతాల్లో షబ్ ఏ ఖాదర్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదులలో ముస్లిం సోదరులంతా రాత్రంతా జాగారం నిర్వహించారు. ఈ రాత్రిని పవిత్ర రాత్రి అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ దిగివచ్చిన రాత్రి. అలాగే ఆ మసీదుల్లో రాత్రంతా నమాజ్ చేసి జాగారాలు నిర్వహించారు. పలువురు యువకులు ఖురాన్ పటించారు. ఆయా మసీదుల్లోని మత గురువులు ఈ రాత్రి విశిష్టత గురించి వివరించారు. అలాగే కఠోర ప్రార్థనలు చేశారు. కురాన్ వచనాలు మొదట



ప్రవక్త అవతరించిన రోజును వివరించారు. ఈ రాత్రి 1000 నెలల కంటే ఎక్కువ పవిత్రతను కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, ఇంతియాజ్, మథీ న్ ఖాన్, ఇజాజ్ ఖాన్, షేర్ ఖాన్, జలీల్, అజ్జు, యూసఫ్, అహ్మద్ ఖాన్, ఇమామ్ సెట్, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

**- అల్విదా శుక్రవారం భారీ ఎత్తున నమాజులు**

కమాన్ పూర్ మండలంలో అల్విదా శుక్రవారం ముస్లిం సోదరులు భారీ ఎత్తున నమాజ్ చేశారు.రంజాన్ నెల శుక్రవారంను అల్విదా శుక్రవారం అంటారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం రొంపి కుంట గ్రామాల్లోని మజీద్ ల లో ముస్లిం సోదరులు వెళ్లి అల్విదా శుక్రవారం గురించి మత గురువులు షోయబ్ ఆలం వివరించారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ కలీం, షౌకత్ ఖాన్, వసీం ఖాన్, 108 హబీబ్, లల్లు, అఫ్సర్, తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మహేష్ గితే బాబా సాహెబ్‌ను ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం కలిశారు. జనం కోసం జర్నలిస్టు అనే నినాదంతో ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ సభ్యులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి వివరించా రు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గౌరి శంకర్, శ్యామంతులఅనిల్, సయ్యద్ షరీఫ్, కులేరి కిషోర్, చందు, రవికాంత్ పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన ట్రాఫిక్ ఎస్సై రమేష్

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రానికి సిరిసిల్ల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అల్లం రమేష్ సందర్శించి ఆర్ఆర్ బి,బ్యాంకింగ్,యస్ యస్ సి శిక్షణ విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ తరగతులను బోధించడం జరిగింది.ఎస్సై అల్లం రమేష్ మాట్లాడుతూ తను చదువుకున్న స్థితి గతులను ఇప్పుడు వస్తున్న పేపర్ మోడల్, ఆర్థమాటిక్ అప్లికేషన్ మెథడ్,కరెంట్ అఫ్ఫైర్స్ విధానాలను పూర్తిగా విశ్లేషణముగా తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి, కోర్స్ కోఆర్డినేటర్ హరీష్,ఫాకల్టీ నాగరాజు,సిబ్బంది సురేష్,దివ్య, ప్రసాద్,మురళి, వనితలు పాల్గొన్నారు.

## మోర్ సూపర్ మార్కెట్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం

**- రీజనల్ మేనేజర్ కరణ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణలో మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ ఏరియా రీజినల్ మేనేజర్ కరణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మోర్ 79వ బ్రాంచిని ఎస్ ఎఫ్ టి ప్లీజ్ పెద్ద పెల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మోర్ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన ప్రతి ఒక్క వస్తువును అందజేయడం జరుగుతుందని మళ్లీ చాలా గృహ ఉపయోగకర వస్తువుల్లో నిత్యావసర వస్తువుల్లో రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏరియా మేనేజర్ నల్లగొండ సందీప్ మాట్లాడుతూ ప్రజలకు కస్టమర్లకు మరింత చేరువయేందుకే పెద్దపల్లిలో మోర్ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్యాల రమేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ వారసంత వేలం రూ.3,46,915 లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం సెంటినరీ కాలనీ వారసంత వేలం నిర్వహించారు. ఎంపీఓ దేవరకొండ ఉమేష్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ రమేష్ పంచాయతీ సెక్రెటరీ భూక్య ప్రేమలత ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. వేలంలో పాల్గొన్న వారి మధ్య పోటీ జరిగింది ఈ క్రమంలో గ్రామానికి చెందిన పేరుమండ్ల శంకర్ రూ.3,46,915/-లతో పాట పాడి వేలం దక్కించుకున్నారు. ఏప్రిల్ నుండి మార్చి-2026 వ సంవత్సరం వరకు గ్రామపంచాయతీ నిబంధనల మేరకు వ్యాపారస్తుల నుండి రుసుము వసూలు చెయ్యాలి.

## కొత్తపల్లిలో దేశినికోటి ఇఫ్తార్ విందు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ దేశిని కోటి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ముస్లింలకు పరమ పవిత్రమైన రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కఠిన ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గల మసీదులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందును స్వీకరించారు. హిందూ ముస్లిం తేడా లేకుండా మతసామరస్యాన్ని చాటుతూ ఒకరి పండుగలకు ఒకరు హాజరవుతూ మనమంతా ఒక్కటే అన్న భావంతో పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ముస్లిం పెద్దలు కొత్తపల్లి పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలలో ఘనంగా జననేత ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేశారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సెస్ ఆఫీస్ ముందు నిరసన చేసిన అడవిపదిర గ్రామస్తులు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో అధిక భకాయిలు చెల్లించమని కరెంట్ కనెక్షన్ కట్ చేయడంతో వీర్నపల్లి సెస్ ఆఫీస్ ముందు నిరసన చేశారు.